తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
05 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు

○అతి పెద్ద 420లు .. బీఆర్ఎస్ నేతలే

○లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం కట్టారు .. చుక్కనీరు రావటం లేదు

○బీఆర్ఎస్, బిజెపి నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

○కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) : బీఆర్ఎస్ నేతలే దేశంలో అతి పెద్ద 420లని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినా.. రైతులకు చుక్కనీరు అందించలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాజేందర్‌రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఇందిరా చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్‌రామ్ చౌక్ మీదుగా కోర్టు చౌరస్తా, అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వెలిచాల రాజేందర్ రావు తో పాటు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు కాంగ్రెస్ నాయకు లతో కలిసి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విషప్రచారం పై తీవ్రంగా మండిపడ్డారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ.. రూ.22 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. పేదలకు సన్నబియ్యం, మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, గ్యాస్ సబ్సిడీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.బీఆర్ఎస్, బీజేపీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాజేందర్ రావు అన్నారు. రాబోయే రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ నేతల పరిస్థితి అధ్వానంగా తయారైందని, "రాత్రి డీల్.. తెల్లారితే రీడీల్" అంటూ ఆ పార్టీ నేతల తీరు పై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, గసిగంటి కుమార్, కోడూరి రవీందర్‌గౌడ్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, తిప్పారపు శ్రీనివాస్, పద్మ, మహాలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు తెలుసుకున్న టీబీజీకేస్ శ్రేణులు..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.1వ గనిని టీబీజీకేఎస్ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల తర్వాత గత 30 నెలల కాలంలో నాలుగు మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి కేవలం 55 మందిని మాత్రమే అన్‌ఫిట్ చేశారని,అనారోగ్యంతో ఉండే కార్మికులకు అన్‌ఫిట్ ద్వారా లభించే కారుణ్య నియామకాలను నిలిపివేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థలో గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘాల వైఫల్యం వలన ఎన్నడు లేని విధంగా ఆబ్సెంటిజం పేరుమీద వందలాది ఉద్యోగులను సస్పెండ్ చార్జీట్లు డిస్మిస్ ల పేరిట వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు.సింగరేణి కార్మికులకు ఐదు సంవత్సరాలకు నిర్వహించే పీఎంఈ మెడికల్ టెస్ట్ ప్రతి సంవత్సరం చేయాలని యాజమాన్యం సర్క్యులర్ ఇస్తే దీనిపైన కనీసం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నోరుమెదపడం లేదని పేర్కొన్నారు.పీఎంఈ కోసం వచ్చే కార్మికునికి కనీసం ఆసుపత్రిలో సరైన ఎక్విప్మెంట్ మిషన్లు, బీపీ మెషిన్లు సరిగా పనిచేయకపోవడం, సరైన స్టాఫ్ కూడా లేరని పేర్కొన్నారు. మరో వారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగుస్తున్నందున కార్మికులందరు ఎన్నికలకు సిద్ధంగా కావాలని,కార్మికులకు నష్టం చేసిన కార్మిక సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఆర్జీ-వన్ ఉపాధ్యక్షులు వద్దేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, కోశాధికారి చెల్పూరి సతీష్, మురళీకృష్ణ, సునీల్, నాంపల్లి, వెంకటేష్, సురేష్, సతీష్, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.



# 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి..

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ధ్వజమెత్తారు..



గోదావరిఖని, జనంసాక్షి : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంటవార్పు, మార్కండేయకాలనీ లోని లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద రూ.2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది.ఆసరా పింఛన్లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది.కేసీఆర్ కిట్, గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది.అమ్మ ఒడి, గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది.మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు, మహిళల సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది. షీ టీమ్స్ మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు.గురుకులాలు, విద్యా సదుపాయాలు, బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా,కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల విజయరెడ్డి, తస్నీమ్ భాను, అనుముల కళావతి, పర్శ స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్, బిక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు,నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు..420 హామీలపై..

## ప్రజలను చైతన్యపరుస్తున్న సోమారపు లావణ్య..

గోదావరిఖని, జనంసాక్షి : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసి 6 గ్యారెంటీలు,420 హామీల పట్ల రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలను చైతన్యం చేస్తూ ప్రతి డివిజన్‌లో ప్రజల వద్దకు వెళ్తూ రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకురాలు,మాజీ కార్పొరేటర్,ఉన్నత విద్యావంతురాలు సోమారపు లావణ్య అన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రాంచందర్‌రావు కార్యక్రమాన్ని ఫోన్‌లో ప్రశంసించారని ఆమె పేర్కొన్నారు.గత వారం రోజులుగా బీజేపీ కార్యకర్తలు రామగుండం కార్పొరేషన్‌లో డివిజన్ల వారీగా పర్యటన చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు తెలుపుతున్నారన్నారు. రామగుండం కార్పొరేషన్‌లో చేస్తున్న కార్యక్రమాల పట్ల బీజేపీ రథ సారథి హర్షం వ్యక్తం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమం నిర్వహిస్తే తప్పక హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగిందని సోమారపు లావణ్య తెలిపారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ మందిర్‌లో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధర్మాన్ని రక్షించి, లోకకళ్యాణం కోసం శ్రీకృష్ణ భగవానుడు అందించిన బోధనలు నేటికీ, ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పట్టణ ప్రజలకు, చిన్నారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు కృష్ణుడు, రాధమ్మ వేషధారణలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని అన్నారు. అలాగే ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి చైర్‌పర్సన్ బహుమతులు అందజేశారు.పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీకృష్ణ భగవానుడిని ప్రార్థించినట్లు ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు వెంకట్ దాస్, కావేటి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీకాంత్, నితిన్, నితీష్ తదితర పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గన్నేరువరంలో ఉచిత వైద్య శిబిరం




**గన్నేరువరం, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం గన్నేరువరం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లచ్చినర్సు ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా మెడికవర్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గ్రామీణ ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తేవడం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి 150 మంది హాజరుకాగా వైద్యులు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగరు, ఈసీజీ, రక్త పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామంచ స్వామి, మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, విద్యాసాగర్, రాకేష్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో నలుగురి ప్రాణాలు కాపాడిన కామారెడ్డి పోలీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4( జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పోలీసుల సకాలంలో స్పందన, సమన్వయంతో ఒకే కుటుంబానికి చెందిన తండ్రితో పాటు ముగ్గురు చిన్నారుల ప్రాణాలు కాపాడబడ్డాయి. లింగంపేట బ్లూకోట్స్, పోలీస్ కంట్రోల్ రూమ్ (పీసీర్ ), సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతకు జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.సెప్టెంబర్ 3 అర్ధరాత్రి లింగంపేటలో పాత ఇనుప సామాను వ్యాపారం చేసుకుంటున్న చిత్తారి రాజు మద్యం సేవించిన అనంతరం భార్యతో గొడవపడి, ఆవేశంలో తన ముగ్గురు పిల్లలను వెంట తీసుకుని టాటా ఏస్ వాహనంలో ఇంటి నుంచి బయలుదేరాడు. తాను చనిపోతానంటూ చెప్పడంతో విషయాన్ని గుర్తించిన లింగంపేట బ్లూకోట్స్ సిబ్బంది వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు.పీసీర్ నుంచి సమాచారం అందుకున్న సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది జగదీష్ వెంటనే అప్రమత్తమై ప్రధాన రహదారులపై గాలింపు చేపట్టారు. వేగంగా వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని గుర్తించి నిలిపివేసి పరిశీలించగా, అందులో రాజుతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే లింగంపేట పెట్రోలింగ్ సిబ్బంది అక్కడికి చేరుకుని రాజుకు కౌన్సెలింగ్ ఇచ్చి, పిల్లలతో సహా నలుగురినీ క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం అందిన వెంటనే పోలీసు లు సమన్వయంతో స్పందించడంతో నలుగురి ప్రాణాలకు ముప్పు తప్పింది. .అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే పోలీసులను సంప్రదించాలని, సమస్యలను ఆవేశంతో కాకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని జిల్లా పోలీసులు సూచించారు. లింగంపేట బ్లూకోట్స్, సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది ప్రదర్శించిన తక్షణ స్పందన, సమయస్ఫూర్తి, సమన్వయం పోలీసు శాఖకు అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ పోరు



**గన్నేరువరం, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**కాంగ్రెస్ గ్యారెంటీల మోసాన్ని బాకీ కార్డులతో ఎండగడతామని గన్నేరువరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న అన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన విధంగా కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కి శ్రీకారం చుట్టారు. శుక్రవారం రోజున గన్నేరువరం మండల కేంద్రంలో గంప వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు..ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటికి ఒక్కో మహిళకు రూ. 82,500 బాకీ పడ్డారని చెప్పారు. రైతు భరోసా నాలుగు ఎకరాల రైతుకు రూ. 2,00,000, బాకీ పడ్డారని, వరి పంటకు రూ. 500 బోనస్ ప్రతి ఎకరంకు రూ. 75,000 బాకీ,అలాగే రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి రూ. 12,000 రెండు సంవత్సరాలకు రూ. 24,000 బాకీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 హామీ. రెండు సంవత్సరాలకు రూ. 24,000 బాకీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు బాకీ నిరుద్యోగ భృతి 33 నెలలకు రూ.1,32,000 బాకీ, వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి రూ. 66,000 బాకీ ఉన్నారని తెలిపారు. ఇప్పుడు బుద్ధి చెప్పకపోతే మరో సంవత్సరం నర పాటు వారి అరాచకాలకు అడ్డే ఉండదని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాత సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్, కొట్టే భూమయ్య, బోయిని అంజయ్య, బోయిని కుమార్, పత్తి అంజి, బొడ్డు బాలయ్య,పురుషోత్తం కిషన్ గౌడ్, మాందాల సాగర్,కల్లేపల్లి మల్లయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుత్పా అలీసాగర్ ఆయకట్టు సాగునీటి విడుదలకు అనుమతి





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 జనం సాక్షి :**నిజామాబాద్ జిల్లాలోని గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసేందుకు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వరి పంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. అలీసాగర్, గుత్పా లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు.వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్పా ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు.రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భూపతి రెడ్డి తెలిపారు. గుత్పా, అలీసాగర్ ఆయకట్టు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్పందించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలిపారు

# రాహుల్ గాంధీపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 4 (జనం సాక్షి)** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను అవమానించిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ డిమాండ్ చేశారు. ఖర్గేపై కుల వివక్షకు పాల్పడిన ఘటనను నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష, అంటరానితనం, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు. ఖర్గే






పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారన్న ఘటన తీవ్రంగా ఖండించదగినదని, ఇది ఖర్గేను మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే నని అన్నారు."కులం మనిషి పుట్టుకను నిర్ణయిం చవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరు" అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధంబీఆర్ఎస్ పదేళ్ల పాలన, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ప్రజల సమక్షంలో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని షబ్బీర్ అలీ సవాల్ విసిరారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమం వంటి అన్ని రంగాల్లో రెండు ప్రభుత్వాల పనితీరును పోల్చేందుకు సిద్ధమన్నారు ఎ .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, విద్యా సంస్థల అభివృద్ధి, వైద్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని షబ్బీర్ అలీ అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని, ఖర్గేను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీపై కేసులు పెట్టి ప్రజల గొంతును అణచలేరని స్పష్టం చేశారు.మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ౹ాజూ చైర్మన్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో వెయ్యి తప్పులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 జనం సాక్షి** :కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో వెయ్యి తప్పులు, వేల కోట్ల అప్పులు తప్ప చెప్పు కోవడానికేముందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి..1000 రోజులవుతున్నా అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చారు.ఆరోగ్యలక్ష్మీ పథకం కింద 35,80,656 మంది లబ్ధిదారులు,వితంతు పెన్షన్ల స్కీమ్ ద్వారా 15,73,050 మంది లబ్ధిదారులు,ఒంటరి మహిళా పెన్షన్ల పథకం కింద 1,43,930 మంది లబ్ధిదారులు,బీడీ కార్మికులకు ఇచ్చిన ఆసరా పథకం ద్వారా 4,25,793 మంది లబ్ధిదారులు ,కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ స్కీమ్ ల కింద 12,71,839 మంది లబ్ధిదారులు,కేసీఆర్ కిట్స్ పథకం ద్వారా 13,90,636 మంది లబ్ధిదారులు ,కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్ ద్వారా 6,25,940 మంది లబ్ధిదారులు,హెల్త్ హైజనిక్ కిట్ కింద 11,32,231 మంది లబ్ధిదారులు,దళితబంధు పథకం కింద 36,204 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని జీవన్ రెడ్డి పేర్కొన్నా



రు.ఆర్మూర్ ను అవినీతికి అడ్డాగా మార్చిన వినయ్ రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆర్మూర్ ను అవినీతికి అడ్డాగా మార్చారని జీవన్ రెడ్డి ఆరోపించారు.సారా భట్టి నుంచి నల్ల మట్టి వరకూ ఆర్మూర్ నియోజకవర్గాన్ని నిలువు దోపిడీ చేస్తున్న అవినీతి చక్రవర్తి ఈ వినయ్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. ఈ పైసా వసూల్ రెడ్డి కనుసన్నల్లోనే ఆర్మూర్ నియోజకవర్గంలో పేకాట క్లబ్ లు, వ్యభిచార గృహాలు, బెట్టింగ్ లు, మట్కా, గుట్కా వ్యాపారాలు యధేచ్ఛగా సాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్, ఇతర సిబ్బంది వినయ్ రెడ్డి అడుగులకు మడుగులొట్టుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నిఘా వర్గాల ద్వారా అందిన వినయ్ రెడ్డి అవినీతి చిట్టా చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మయం చెందినట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా స్తానిక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తీరుపై కూడా జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల హామీలు విస్మరించిన దద్దమ్మ రాకేష్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. ప్రజలు నమ్మి ఓట్లేస్తే ఒక్క హామీని కూడా అమలు చేయకుండా, అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా ధర్మం, దేశం అంటూ గాలి మాటలతో కాలం గడుపుతున్నారని ఆయన దుయ్యబట్టారు.ఎన్నికల్లో ప్రముఖంగా ప్రస్తావించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, ఉచిత వైద్య సేవల హామీలేమ య్యాయని జీవన్ రెడ్డి నిలదీశారు.ఈ కార్య క్రమంలో మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు,సీనియర్ నాయకులు రాజారాం యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో హమాలీ పనులు చేయించడం సిగ్గుచేటు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04, ( జనం సాక్షి)**కరీంనగర్ పట్టణంలోని బీసీ--1 బాలుర వసతి గృహంలో విద్యార్థులతో వంట సామగ్రిని నాలుగు అంతస్తుల పైకి మోయించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ ఆరోపించారు. చదువుకోవడానికి వచ్చిన విద్యార్థుల తో పనులు చేయించడం సరికాదన్నారు .విద్యార్థులను పనులకు వినియోగిస్తున్న వార్డెన్ ధనలక్ష్మిని తక్షణమే సస్పెండ్ చేయాలని, బీసీ సంక్షేమ అధికారి హాస్టల్‌ను సందర్శించి ఘటనపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో హమాలీ పనులు చేయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే బీసీ డీడీ కార్యాల యం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అరవింద్ హెచ్చరించారు.

# ట్రాన్స్ఫార్మరా కరుణించు



**మల్లాపూర్, సెప్టెంబర్03 (జనం సాక్షి)** మండల కేంద్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో సతమతమవుతున్నామని ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి వినూత్నంగా నిరసన చేపట్టారు.స్థానికంగా అందుబాటులో ఉండవలసిన విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది పట్టణ ప్రాంతాల్లో ఉండడంతో సమస్యలు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది, రాత్రి, పగలు సమయాల్లో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో దేవుడికే తెలుసు అని ఒక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఇకనైనా ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు .

# మతిస్థిమితం లేని మహిళా ఆత్మహత్య



**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 04 ( జనంసాక్షి )** : కరీంనగర్ లోని దుర్శేడ్ గ్రామం ఒక మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. చీలుపల్లి శ్రీవిద్య, వయస్సు (36), గృహిణి, పద్మశాలి కులానికి చెందినవారు, దుర్శేడ్ నివాసిని . 10 సంవత్సరాల క్రితం జగిత్యాలకు చెందిన తిరుపతి, తండ్రి అంగయ్యతో ఆమెకు వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె కలదు .మృతురాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత నెల రోజులుగా ఆమె భర్త హైదరాబాద్‌లోని పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ అక్కడే ఉంటున్నాడు.ఈ నెల 4 వ తేదీన 11:00 సమయంలో శ్రీవిద్య బాత్రూం కి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బాత్రూం తెరిచి చూడగా శ్రీవిద్య చీరతో ఉరి వేసుకొని అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే కుటుంబ సభ్యులు కరీంనగర్ రూరల్ పోలీసులకు సమాచారం అందించి, ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై సంబంధిత పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ఒక అమ్మాయి కలదు మృతులాలి మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తల్లి జిల్లా సవిత ఫిర్యాదు చేసినది ఆమె ఫిర్యాదును బట్టి చర్య తీసుకొనబడును.

# మండల స్థాయి ఆటల పోటీలలో రాణించిన విజ్ఞాన్ విద్యార్థులు




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04, (జనంసాక్షి) :**ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన ఆటల పోటిలలో ఎల్లారెడ్డిపేట విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకొని పాఠశాలకు క్రీడాల్లో కూడా మంచి పేరు తీసుకురావడం జరిగిందని శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్ తెలిపారు. అండర్-14 బాలర విభాగంలో కబడ్డి ఆటలో మొదటి స్థానం సాధించారన్నారు. అదేవిధంగా అండర్-14 బాలర విభాగంలో వాలీబాల్‌లో రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. బాలికల ఖోఖో పోటీలలో అండర్ - 14 విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. వాలీబాల్‌లో కూడా బాలికలు రెండవ స్థానం కబడ్డిలో మొదటి స్థానం సాధించారన్నారు. అండర్ - 14 బాలరు విభాగంలో ఖోఖో పోటీలలో మొదటి స్థానం వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులను క్రీడాల్లో మంచి శిక్షణ ఇచ్చిన పిఈటిలు భరత్ కుమార్, రాకేష్, దివ్యను, రాణించిన క్రీడాల్లో రాణించిన విద్యార్థులను కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, డైరెక్టర్లు నయిమా, అశ్రఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# విజ్ఞాన్ పాఠశాలలో శ్రీకృష్ణష్టామి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణష్టామి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణాని, గోపికల వేషదారణలు వేశారు. చిన్నారుల వేసిన శ్రీకృష్ణని, గోపికల వేశాదారణలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, పిఈటిలు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలపై కేబుల్స్ క్రమబద్ధీకరణకు చర్యలు



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04, ( జనం సాక్షి) కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలో విద్యుత్ స్తంభాలను వినియోగిస్తున్న కేబుల్ టీవీ, ఫైబర్ నెట్‌వర్క్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించారు. డీఈ/ఆపరేషన్ కరీంనగర్ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఏఈలు, ఏడీఈలు, కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ ఆప్టిక్, కేబుల్ టీవీ, డిష్ కేబుల్స్‌ను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులు సూచించారు. రోడ్డు క్రాసింగ్‌ల వద్ద జిగ్‌జాగ్‌గా ఉన్న కేబుల్స్‌ను తొలగించి సక్రమంగా అమర్చాలని, గణేష్ నవరాత్రులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గుంపులుగా ఉన్న కేబుల్స్‌ను క్రమబద్ధీకరించి, స్తంభాలకు క్లాంపులతో సక్రమంగా అమర్చాలని, ప్రతి కేబుల్‌కు సంబంధిత సంస్థ వివరాలతో గుర్తింపు ట్యాగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కేబుల్ రూటింగ్, జీఐఎస్ సర్వే వివరాలను విద్యుత్ శాఖకు అందజేయాలని కోరారు. కేబుల్ సంస్థలు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంయుక్త తనిఖీలకు హాజరై విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని అధికారులు తెలిపారు. నిబంధనలు పాటించని కేబుల్స్‌ను తొలగిస్తామని స్పష్టం చేశారు.

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలే గుణపాఠం

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04, ( జనం సాక్షి)**ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట 'వంటా వార్పు' నిరసన నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావుతో కలిసి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు మరో 825 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా నెరవేర్చలేదని



ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రివర్గం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు .కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, సుధగోని మాధవి, గాదె రూప, యూసుఫ్, అలీ, జమ్ము, రూరల్ అధ్యక్షుడు పెండ్యాలశ్యామ్‌సుందర్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 04 ( జనంసాక్షి )** శుక్రవారం రోజున కరీంనగర్ రూరల్ పోలీస్లు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, దుర్శేడు వైపు నుంచి కరీంనగర్ వైపు ఇసుక లోడుతో వస్తున్న 3 ట్రాక్టర్లన పోలీసులు అనుమానంతో ఆపి తనిఖీ చేశారు .ట్రాక్టర్లలో ఉన్న ఇసుకకు సంబంధించి అనుమతులు, రవాణా పత్రాలు చూపించాలని పోలీసులు కోరగా, డ్రైవర్లు తాము బొమ్మకల్, చేగుర్తి, ప్రాంతాలకు చెందిన వారమని, చేగుర్తి ప్రాంతంలోని ఇసుక బాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో నింపుకొని, కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. దీంతో పోలీసులు మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించి, డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి కేసులు నమోదు




చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిని సంబంధిత తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లు రికార్డులు ఉంటే, నిబంధనల ప్రకారం వారి వివరాల ను నమోదు చేసి షీట్ ఓపెన్ చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై కూడా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ట్రాక్టర్లను సీజ్ చేసి డ్రైవర్లు, ఓనర్లు ఎగురుల వెంకటేశం, గన్ను మణి దీప్, భూతం మధు, పై చట్టపరమైన చర్యలు చేపడతామని ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు

# గుడుంబా తయారీపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**యైటింక్లైన్ కాలనీ ,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** గుడుంబా అక్రమ తయారీపై ఉక్కుపాదం మోపేందుకు గోదావరిఖని టూ టౌన్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుడుంబా తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో శుక్రవారం కేకే నగర్, రాజీవ్ నగర్ తండా శివారు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆయా ప్రాంతాల్లోని పొదలు, నిర్మానుష్య ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో పొదల్లో అక్రమంగా దాచి ఉంచిన సుమారు 500 లీటర్ల బెల్లం పాకం, గుడుంబా తయారీకి ఉపయోగించే





పాత్రలు, ఇతర సామాగ్రిని గుర్తించారు. అక్రమ గుడుంబా తయారీని అడ్డుకునే చర్యల్లో భాగంగా బెల్లం పాకంతో పాటు తయారీకి ఉపయోగించే సామాగ్రిని పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమంగా గుడుంబా తయారు చేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు .గుడుంబా తయారీ, విక్రయాలు చట్టవిరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆర్. రవికుమార్, ఎం. కనకయ్య, ఎం. పూర్ణచందర్, జె. రమేష్, సయ్యద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

# మాదాసి దంపతులను సన్మానించిన మైనింగ్ స్టాఫ్



**గోదావరిఖని, జనంసాక్షి :** కష్టజీవుల పక్షపాతిగా మాదాసి రామమూర్తి చేసిన సేవలు అమోఘమని మైనింగ్ స్టాఫ్ నాయకులు కొనియాడారు .గోదావరిఖనిలో మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో మాదాసి దంపతులను ఘనంగా సత్కరించిన అనంతరం మాట్లాడారు .38 సంవత్సరాల క్రితం జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీగా సింగరేణి సంస్థలో చేరి ఉత్తమ సూపర్వైజర్గా అనేక అవార్డులు ప్రశంసా పత్రాలు అందుకున్నారని వెల్లడించారు. ప్రతిష్టాత్మక రాష్ట్ర శ్రమశక్తి అవార్డు స్వీకరించారని,తన ఉద్యోగ జీవితంలో ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రక్షణ క్రమశిక్షణతో పని చేశాడని, సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు.సింగరేణి జేఏసీ ఉద్యమ కారునిగా సకల జనుల సమ్మె నిర్వహణలో అత్యంత కీలక భూమిక పోషించాడని పేర్కొన్నారు. జర్నలిస్టుగా,కవిగా,రచయితగా ఎన్నో పుస్తకాలు రాసి ప్రజలను చైతన్య పరిచాడని వెల్లడించారు.సింగరేణి కార్మికు నాయకునిగా అనేక సమస్యలపై పోరాటం చేసిన మాదాసు రామ్మూర్తి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి మైనింగ్ స్టాఫ్ సోదరులందరి తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .భవిష్యత్తు లోనూ వారి సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిం చారు. రామమూర్తికి అండగా నిలిచిన ఆయన సతీమణి కళాజ్యోతిని వారు అభినందించారు .ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ నాయకులు చల్లా రవీందర్‌రెడ్డి, దొంగల శ్రీనివాస్, బంటు సురేష్, మెడ మోహన్‌రెడ్డి, రమేష్, తాండ్ర సత్యనారాయణ, మైనింగ్ స్టాఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**గోదావరిఖని, జనంసాక్షి** ఎన్నికల మానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక శంకర్‌తో కలిసి తోడేటి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు సర్వసం కోల్పోయామన్నారు.ఉద్యమ సమయంలో అనేకమార్లు లాఠీ దెబ్బలు తిని, పోలీస్ స్టేషన్లలో కేసులను కూడా భరించామని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ నెల 7న ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారుల హామీలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కాగా,తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఈనెల 6న గోదావరిఖని మార్కండేయ కాలనీలో జరిగే సమావేశానికి సభ్యులందరూ హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కల్వచర్ల కృష్ణవేణి, అనుముల కళావతి,నూతి తిరుపతి, కత్తెరమల్ల రమేష్, పర్స స్వాతి, తోడేటి స్వరూప, శాంతలక్ష్మీ, నగునూరి రాజయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ నేతలే దేశంలో అతి పెద్ద 420లని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినా.. రైతులకు చుక్కనీరు అందించలేక పోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాజేందర్రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఇందిరా చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్‌రామ్ చౌక్ మీదుగా కోర్టు చౌరస్తా, అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వెలిచాల రాజేందర్‌రావు తో పాటు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విషప్రచారం పై తీవ్రంగా మండిపడ్డారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అయినా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించే కార్యక్రమం కొనసాగుతోందని, ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో మరో రెండు లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ.. రూ.22 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, గ్యాస్ సబ్సిడీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.బీఆర్ఎస్, బీజేపీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాజేందర్‌రావు అన్నారు. రాబోయే రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ నేతల పరిస్థితి అధ్వానంగా తయారైందని, "రాత్రి డీల్.. తెల్లారితే రీడీల్" అంటూ ఆ పార్టీ నేతల తీరు పై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వెల్బుల వెంకటేష్, గసిగంటి కుమార్, కోడూరి రవీందర్‌గౌడ్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, తిప్పారపు శ్రీనివాస్, రావర్ల పద్మ, మాలోతు మహలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార దినోత్సవాలు



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 4(జనంసాక్షి )**జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ నాలుగు రోజుల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ ఒ ) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటరు మరణించిన సందర్భంలో వారి పేరును జాబితా నుంచి తొలగించేందుకు ఫారం-7ను సంబంధిత బిఎల్ఒకు అందజేయవచ్చని తెలిపారు.అలాగే ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు అవసరమైతే సంబంధిత బిఎల్ఓ ను సంప్రదించాలని అధికారులు కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో తన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# హామీలు అమలు చేయని

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ వంటా వార్పు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 04 (జనం సాక్షి)**మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, బిఆర్ ఎస్ ఎస్ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు నిరసన తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి జనగామ శరత్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుపర్చాలి మహిళలకు ఫించిని పెంచుతాను అని మాట ఇచ్చారు. మాట తప్పిన ముఖ్యమంత్రి రైతులను హరిగోశ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం యురియ యాప్ వలన రైతులకు యురియి దొరకడం లేదు, గోదాంలో నిల్వ ఉన్న యాప్ మాత్రం చూపించడం లేదు ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం అర్థమవుతుంది ప్రజలు దీన్ని గమనిస్తున్నారు. వెంటనే యూరియా ఎలాంటి యాప్ లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న జనగామ శరత్ వు, ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కొమ్ము బాలయ్య, కల్వకుంట్ల గోపాలరావు, ఏనుగు విజయ రామారావు, మాజీ ఎంపీపీ అక్కిరాజు శ్రీనివాస్, ఎండి సర్వర్ పాషా, రాసమడుగు సంతోష్ రావు, నల్ల నరసయ్య, కొమ్మెట రాజు, సడిమెల ఎల్లం, అల్లం లక్ష్మణ్, కూర సావిత్రి, అపర్ణ, రేణుక, భాగ్యమ్మ, ఎండి అన్వర్, ఎద్దండి నరసింహారెడ్డి, షాద శ్రీనివాస్,



## సౌదీలో మృతి చెందిన రుద్రంగి వాసి మృతదేహం స్వగ్రామానికి



**రుద్రంగి: జనంసాక్షి** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గడ్డం మోహన్ గత నెల 23వ తేదీన గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాలో అనారోగ్యంతో మృతి చెందారు. అయితే వీసా గడువు ముగియడం, పాస్ పోర్ట్ రెన్యూవల్ కాకపోవడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.దీంతో బాధిత కుటుంబ సభ్యులు స్థానిక బీజేపీ జిల్లా కార్యదర్శి సంద్యాడపు వెంకటేష్ గారిని సంప్రదించారు. వెంటనే ఆయన ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత ఎంబసీ అధికారులతో మాట్లాడి వారం రోజుల్లోనే మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు అంబులెన్స్ తో సహా అన్ని ఏర్పాట్లు చేయించారు. శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు ముగియగా, తమకు అండగా నిలిచి సహాయం అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి, బీజేపీ జిల్లా కార్యదర్శి సంద్యాడపు వెంకటేష్ గారికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హనుమాన్ సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణ కరపత్రం ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04, ( జనం సాక్షి)**కరీంనగర్ లోని జ్యోతినగర్‌లో ఉన్న హనుమాన్--సంతోషిమాత ఆలయాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్‌రావును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించడంతో పాటు అవసరమైన కృషి చేస్తానని రాజేందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, మాజీ కార్పొరేటర్ వాల రమణారావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## వీణవంక జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు

వీణవంక సెప్టెంబర్ 4 (జనం సాక్షి) వీణవంక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీపీ ఎస్,జెడ్ పి హెచ్ ఎస్,మోడల్ స్కూల్స్,ఒకేషనల్ స్కూల్స్,కేజీబీవీ లాంటి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, అవార్డులను ప్రదానం చేసింది. అందులో భాగంగా వీణవంక మండలం నుండి ఎంపీపీ ఎస్, చల్లూరు కు చెందిన ఉపాధ్యాయురాలు గోలి వసుమతి, గన్ముకుల మోడల్ స్కూల్ కు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కందుగుల రవిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేసి,శుక్రవారం రోజున అవార్డులను ప్రదానం చేయడం జరిగింది.అవార్డులు అందుకున్న ఇద్దరు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్,, విద్యాధికారిణి శోభారాణి అభినందించారు.జిల్లా ఉపాధ్యాయ సంఘాలు,ఉపాధ్యాయులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్తక వాణిజ్య వ్యాపార సంఘాల ఆత్మీయ సమ్మేళనం



**గోదావరిఖని, జనంసాక్షి :** వర్తక, వాణిజ్య వ్యాపార సంఘాలు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను శుక్రవారం ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమాన్ని గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ కార్యాలయం జరిగిన వర్తక, వ్యాపార, వాణిజ్యసంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వెయ్యి రోజుల పాలనలో గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రంలో జరిగిన అభివృద్ధితో వ్యాపారస్తులు ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖని పట్టణ అభివృద్ధిలో లక్ష్మీనగర్ వ్యాపార కేంద్రం పునర్నిర్మాణంలో ఒకింత కఠినంగా వ్యవహరించిన ఏ ఒక్కరికి నష్టం జరగలేదని, అభివృద్ధిలో భాగంగా ఒకరిద్దరికి నష్టం జరిగిన భవిష్యత్తులో వారికి కూడా న్యాయం జరిగేలా అనుకూలమైన వ్యాపారం లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విశాలమైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పట్టణ వ్యాపార కేంద్రంతో పాటు నగర అభివృద్ధి చేసేందుకు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు కజాంపురం రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, వ్యాపారస్తులు బంక రామస్వామి, గుగ్గిళ్ళ రవీంద్రచారి, తానిపర్తి గోపాలరావు, బులియన్ మర్చంట్, స్వర్ణకార సంఘం కిరాణా మర్చంట్ అసోసియేషన్, మొబైల్ షాప్, ప్రింటింగ్ అసోసియేషన్, ప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత్తలు కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద కాపీతో ఎఐటీయూసీ వస్తే చర్చించడానికి రెడీ



**గోదావరిఖని, జనంసాక్షి :** స్పష్టత, కాలపరిమితి లేని అగ్రిమెంట్‌ను కుదుర్చుకున్న ఎఐటీయూసీ చారిత్రక ఒప్పందంగా ప్రచారం చేసుకుంటుం డటం విడ్డూరంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్య పోరాటాలను కాదని రెండు నెలల క్రితం ఒంటరిగా సమ్మె నోటీసు ఏఐటీయూసీ సమ్మెను పలుదఫాలుగా వాయిదా వేసుకొని చివరకు యాజమాన్యంతో స్పష్టతలేని ఒప్పందం కుదుర్చుకు౦దని ఆరోపించారు.కాల పరిమితి లేకుండా చేసుకున్న ఒప్పందాన్ని వందేళ్ళ చరిత్ర గల ఏఐటీయూసీ చారిత్రక ఒప్పందంగా ప్రచారం చేసుకుంటుండడం దురదృష్టకరమని పేర్కొన్నారు .యాజమాన్యంతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏ ఒక్క అంశంలో కూడా స్పష్టత లేదని విమర్శిం చారు.సంస్థ మనుగడ కోసం రావాల్సిన బకాయిల విషయంలో సంస్థ ప్రతిష్టను దిగజార్చేల చేస్తున్న రాజకీయ జోక్యాన్ని నివారించ దంలో ఎందుకు యాజమాన్యాన్ని ప్రశ్నించలేక పోయారని నిలదీశారు.మరో ఐదు రోజుల్లో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగుస్తున్న దరిమిలా కార్మిక సమస్యల పరిష్కారం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈనెల 8లోపు సర్క్యులర్లను ఇప్పించి కార్మికుల మన్ననలు పొందాలని సూచించారు .లేదంటే కార్మికుల్లో అబాసుపాలు కావడమే కాకుండా రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.మారుపేర్ల అభ్యర్థులకు తీరని అన్యాయం చేశారని ఆరోపిం చారు.ఒప్పందం మొత్తం డొల్ల అని రాజారెడ్డి పేర్కొన్నారు.ఏఐటీయూసీ కార్మిక ద్రోహానికి పాల్పడిందన్నారు.149 మందిని ఒకనెలలో తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరి౦చినట్టు తెల్పడం ఒక్కటే సంతోషకరమైన విషయ మన్నారు.సొంతింటి కల విషయంలో ఎఐటీయూసీ దోబూచులాట ఆడిందని,1550 ఎకరాల సింగరేణి స్థలాన్ని ఇప్పిస్తానని సవాల్ విసిరారు.సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో బోలెడన్ని సింగరేణి క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈవిలేకరుల సమావే శంలో ఆర్జీ-1,2,3 కార్యదర్శులు మెండె శ్రీనివాస్ .కంట ప్రవీణ్, దొమ్మేటి కొమరయ్య, రాష్ట్ర నాయకులు ఎద్దు కుమార్, మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ నాయకులు మధు బాబు,టెక్నీషియన్ స్టాఫ్ సబ్ కమిటీ నాయకులు అసరి మహేష్, సిహెచ్ వేణుగో పాల రెడ్డి, అనబోయిన శంకర్, తాళ్ల శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నాయకమ్మకు ఘనంగా మంగళహారతులు



**గంభీరావుపేట, సెప్టెంబర్ 4, జనం సాక్షి:**శ్రావణ శుక్రవారం చివరి రోజు సందర్భంగా గంభీరావుపేటలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకమ్మ అమ్మవారికి ఘనంగా మంగళహారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, నాఫ్సాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల తిరుపతిగౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని నాయకులు ఆకాంక్షించారు.బొప్ప దేవయ్య మాట్లాడుతూ ఎగువ మానేరు జలాశయం ద్వారా ఈ ప్రాంత రైతులకు ఆనందం కలుగుతోందని, మున్నూరు కాపులు కులదైవంగా కొలిచే నాయకమ్మ అమ్మవారిని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతిగౌడ్ మాట్లాడుతూ తనను కార్యక్రమానికి ఆహ్వానించి తమలో ఒకరిగా చూసినందుకు అమ్మవారి ఆశీస్సులు తప్పక ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులతోపాటు మున్నూరు కాపు నాయకులు ఎర్ర నరసయ్య, కూర సురేష్, జిల్లెల్ల పరశురాములు, గంట శ్రీనివాస్, గంట అశోక్, పల్లె బాలయ్య, వేషాల పెద్ద రామచంద్రం, వెంకటి, చిన్న రామచంద్రం, రమేష్, పల్లె శ్రీనివాస్, వెనిగాని నచ్చయ్య, గంగిశెట్టి బిక్షపతి, బోయినగారి లింగం, రామచంద్రం, గంధపు రాజు, మల్లేశం, గంధపు శంకర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు

# సంతోషిమాత దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**వైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి) సెప్టెంబర్ 4** 8 ఇంక్లైన్ కాలనీలోని సంతోషిమాత దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి భక్తుల సమక్షంలో కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు చేసి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కార్యక్రమం సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.



# హామీల అమలుకు బీఆర్ఎస్ నిరసన

**గంభీరావుపేట, సెప్టెంబర్ 4, (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగో రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు మండల కార్యాలయం ఎదుట మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హాజరయ్యారు .వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, మహిళలకు రూ.2,500 పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.





కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రవీందర్‌రావు ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు సౌకర్యం కంటే ఇబ్బందులు పెరిగాయని అన్నారు. బస్సుల్లో సీట్లు దొరకక మహిళలు గంటల తరబడి నిలబడి ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సంక్షేమ పథకాలను బలోపేతం చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, అర్హులైన వారికి పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రేషన్ కార్డులు, పెన్షన్ల విషయంలో జాప్యాన్ని నివారించాలని అన్నారు. రైతుల ఎరువులు, కొనుగోళ్లు, మద్దతు ధర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని రవీందర్‌రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు పాల్గొన్నారు

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**రామగిరి జనం సాక్షి** :క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఽ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-1, ఓసీ-2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో శుక్రవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చిన్నారులు 30 మంది కృష్ణులు,40 మంది గోపికలు 10 మంది యశోదల వేషధారాలతో జమ్మికుంట పట్టణంలోని పుర వీధులలో శోభయాత్రలో పాల్గొని యోగ్ చాప్,కోలాటం,చిరుతల భజన,ఘోష్ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ వేడుకలో శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి శ్రీ తేళ్ళ రాజమౌళి,ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి,పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్,ప్రబంధ కారిణి కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు బుర్ర శివయ్య,డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన బి ఆర్ ఎస్ నిరసనగళం



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి)** వెయ్యి రోజులు అవుతున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు గల్లంతయ్యాయని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి ధ్వజమెత్తారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఏగవేత ధోరణి ఎండగడుతూ స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వంటావార్పు బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. హామీల ఫ్లెక్సీలు ప్రదర్శించారు. వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, మహిళలకు రూ.2,500 పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చుతామని చెప్పి వెయ్యి రోజులైనా హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీది అసమర్థ పాలన అని విమర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ పిలుపుమేరకు గత మూడు రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు మహిళలచే వంటావార్పు కార్యక్రమం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎలక్షన్లకు ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, గద్దెనెక్కారని హామీలు నెరవేర్చకుండానే కేసీఆర్ ను విమర్శిస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ, బోనాల పండుగ ఆడపడుచులు అంతా కలిసి అంగరంగ వైభవంగా చేసుకునే వాళ్ళమని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అవేవీ లేవని, ఆడపడుచులకు గౌరవం లేకుండా పోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మేనమామ కట్నం కింద ఆడబిడ్డలకు లక్ష 116 రూపాయలు అందించారన్నారు. మీరు ఇస్తానన్న ఆడబిడ్డలకు తులం బంగారం ఎటు పోయిందని, వికలాంగులకు స్కూటీలు, పెన్షన్లు, సిలిండర్ సబ్సిడీలు ఎటుపోయాయని ప్రశ్నించారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, కంచర్ల రవి గౌడ్, ఆకుల కృష్ణ, దార్నం అరుణా లక్ష్మీనారాయణ, కల్లూరి రేణుక రాజు, దూడం రజనీ శ్రీనివాస్, గుగులోతు రేణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి పండగ సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా ఏర్పాట్లు



**భిక్కనూరు సెప్టెంబర్ 04 (జనం సాక్షి):**–భిక్కనూరు పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు,ఈక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషాధారణలో అలంకరించారు, ఉట్టి కొట్టడం రాధాకృష్ణులు వెన్నతింటూ గోపికలతో సందడి చేయడం,నృత్య ప్రదర్శనలు వంటి పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి,చిన్ని కృష్ణుడు వెన్న దొంగిలించడం,అత్తా కోడళ్ళ మధ్య సరదా గొడవలు,యశోదమ్మను ఆటపట్టించడం వంటి తదితర సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు చక్కటి వేషాదరణతో చూడ ముచ్చటగా ప్రదర్శించి విద్యార్థులను ప్రేక్షకులను ఆకట్టుకున్నారు,అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు ,ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల విలువలపై అవగాహన కల్పించడంతోపాటు,ఆధ్యాత్మిక విషయాలు తెలియజేశారు ,ఈక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సాంప్రదాయ పద్ధతుల పట్ల విలువలు తెలపడంతో పాటు, నాణ్యమైన విద్య నేర్పించడంలో సిద్ధార్థ విద్యాలయ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ముందుంటుందని తెలిపారు,ఈకార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడంలో పాఠశాల పోషకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంతో పాఠశాలలో పండగ వాతావరణంతో కళకళలాడింది.



# వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి



**రుద్రంగి సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ఆది శ్రీనివాస్ సేవలను కొనియాడారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకుడిగా ఉన్న ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డు మోసపూరితం

**సెప్టెంబర్ 04 (జనం సాక్షి):**ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి, అధికారంలోకి వచ్చాక మహిళలు, వృద్ధులు, విద్యార్థులను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామగ్రామాన ప్రజలు నిలదీయాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మోర్తాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన భారీ మహిళా సదస్సు మరియు వంటావార్పు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.నిరసనలో భాగంగా మహిళల తో వంటా వార్పు లో పాల్గొన్నారు మరియు మహిళలతో కలిసి ఎమ్మెల్యే వేముల బతుకమ్మ ఆడారు..ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేదలందరికీ రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని పూర్తిస్థాయిలో అందించాలి; స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి





ఈ డిమాండ్ల తీర్మాన పత్రాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపుతున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను బాకీ కార్డులతో నిలదీసి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.తదనంతరం మహిళలతో కలిసి సహపంక్తి భోజనం చేసారు ఈ కార్యక్రమంలో వేలాది గా మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు.. అలాగే నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాతులకు గురిచేస్తున్నాయి వీధిలో తిరుగుతూ కనిపించిన వారిపై ఒక్కసారిగా దాడి చేయడంతో 13 మందికి గాయాలు మోర్తాడ్ మండల కేంద్రంలో పిచ్చికుక్కల స్వర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి వీధుల్లో తిరుగుతూ కనిపించిన వారిపై ఒకసారిగా దాడి చేయడంతో 13 మంది గాయపడ్డారు. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. కుక్కల దాడిలో ఒక 8 ఏళ్ల బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చిక్షిత కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో 12 మంది క్షేత్రగాతులను మోర్తాడు సిహెచ్ సి కి తీసుకెళ్లారు అక్కడ వైద్యులు వారికి ప్రథమ చికిత్స అందించి యాంటీ రేబిస్ ఇంజక్షన్ చేశారు అధికారుల పై స్థానికులు ఆగ్రహం మోర్తాడ్ లో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రంగా మారుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరించడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రాణ నష్టం జరిగిన తర్వాత అధికారులు స్పందిస్తారా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పిచ్చుకలను పట్టుకుని గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆరు గ్యారెంటీల అమలు

**బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అయితే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ





సందర్భంగా టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, బోనస్, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తున్న ఏకైక సర్కారు కాంగ్రెస్ మాత్రమే అనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలన్నారు. అయితే బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రభుత్వంపై బురద చల్లే విధంగా కార్యక్రమాలకు చేపడుతూ ప్రజల నుండి చీదరించుకునే విధంగా వ్యవహరిం చడం సమంజసం కాదన్నారు. ప్రజల ఆదరణ కోసం పనిచేసే ప్రభుత్వంపై బురదజల్లి పబ్బం గడుపుకుంటున్న పార్టీ నాయకులను ప్రజలు రానున్న ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్తారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆదరించి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బోధన్ పట్టణ అధ్యక్షులు దాము గారు, బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, పాషా, నాయకులు హరికాంత్ చారి, రమేష్ గౌడ్, పల్లెన్న, కాన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, బోధన్నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 04 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధ వేషధారణలతో అలరించగా,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు ఎల్లప్పుడూ సత్యం,ధర్మం మరియు నీతి వైపు నిలబడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. విద్యార్థులు కూడా శ్రీకృష్ణుని ఆదర్శాలను అనుసరించి నిజాయితీ,క్రమశిక్షణ మరియు మంచి విలువలతో జీవితంలో ముందుకు సాగాలని పాఠశాల కరస్పాండెంట్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కథలాపూర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**కథలాపూర్ మండలం లోని భూషణరావుపేట గ్రామంలో శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి ఐ హాస్పిటల్ ఉచిత క్యాంపు నిర్వహించగా 65 మందికి పరీక్షలు చేయగా 51 మంది ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో లయన్ కుందారపు మహేందర్ జెడ్ సి.కోరుట్ల కథలాపూర్ లయన్ సభ్యులు అధ్యక్షులు జవిడి ప్రతాప్ రెడ్డి సెక్రటరీ పిడుగు ప్రసాద్ రెడ్డి ట్రెజరీ పురుటుకపు సంతోష్ రెడ్డి పూండ్ర జనార్దన్ రెడ్డి ముస్కు శ్రీనివాస్ రెడ్డి మామిడిపల్లి శ్రీనివాస్ రెడ్డి మామిడి పెల్లి శేఖర్ రెడ్డి గడ్డం శ్రీనివాస్ రెడ్డి అల్లే పరమేశ్వర్ రిక్కల సంజీవరెడ్డి తాళ్లపల్లి సతీష్ గౌడ్ పిడుగు సంజీవరెడ్డి మేడిపల్లి రాజారెడ్డి మరియు గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## శ్రీనివాస్ పాల్ కు అభినందనలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, సెప్టెంబర్ 04, ( జనంసాక్షి) :** మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా ఎన్నికైన పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ ఎన్నికైన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజ సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రవిదాస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**కరీంనగర్ కల్చరల్ సెప్టెంబర్ 04 జనం సాక్షి**కుల వివక్షకు తావులేని సమసమాజ స్థాపన, సామాజిక సమరసత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ అని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమాలపై శుక్రవారం కరీంనగర్‌లోని శుభ మంగళ కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ రవిదాస్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో 'సామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్యక్రమ కన్వీనర్ బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దళితవాడలను సందర్శించి రవిదాస్ బోధనలు, సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రవిదాస్ చిత్రపటాలతో శోభాయాత్రలు, ప్రత్యేక పూజలు, పేదలకు వస్త్రదానం, అన్నదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీతో పాటు యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. రవిదాస్ జన్మస్థలం నుంచి తీసుకువచ్చిన పవిత్ర మట్టి కలశాన్ని ప్రతి మండలానికి అందజేసి కలశ వందన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల నల్గొండలో సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించిన ఘటనను సాయిని మల్లేశం, బత్తుల లక్ష్మీనారాయణ తీవ్రంగా ఖండించారు. రవిదాస్ మహారాజ్ కీర్తి, సమానత్వ సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ ప్రభుత్వం వెయ్యి రోజుల సూపరిపాలనపై ప్రజా నాయకులకు పాలాభిషేకం



**కథలాపూర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్,భీమారం, మేడిపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విజయవంత పరిపాలనపై ప్రజా నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబర కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ రెడ్డి,మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్,రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య గార్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దిగ్విజయవంతంగా వేయిరోజుల సుపరిపాలనను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా ప్రజా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,అలాగే స్థానికంగా వారు గెలవలేమని గ్రహించి వారి బిఆర్ఎస్ పార్టీ వారే చెబుతున్న మాట శీనన్న పార్టీలకతీతంగా వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయం అని ఒక వైపు చెబుతూనే మరోవైపు మేకపోతు గాంభీర్యాన్ని వహిస్తూ వచ్చే ఎన్నికల్లో మేము గెలుస్తామని చెప్పడం అన్నది నిజంగా సిగ్గుచేటని అలాంటి అబద్ధపు ప్రచారాలను ఇకనైనా మానుకొని ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేస్తే కనీసం ప్రతిపక్ష హోదా అయిన దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మీ భీమారం మేడిపల్లి మండలాలలోని మార్కెట్ చైర్మన్ లు వైస్ చైర్మన్లు మండలాల ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అలాగే ఆయా శాఖలలో వివిధ స్థాయిలలో హోదాలు కలిగిన ప్రజా తాజా మాజీ నాయకులుమరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బిఆర్ఎస్ వైఫల్యాలను విజయవంతంగా ఎండగట్టారు.

# ఆరు గ్యారంటీల అమలేది



**సిరికొండ సెప్టెంబర్ 4:(జనం సాక్షి )**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం దర్పల్లిలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. దర్పల్లి పోస్టాఫీస్ ఎదుట రోడ్డుపై వంటలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 చొప్పున 33 నెలలకు రూ. 82,500 ఇవ్వాల్సి ఉందని, వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ. 4,000 చొప్పున పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ. 6,000 పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని, విద్యార్థినులకు స్కూటీలు అందజేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సుమారు రూ. 12 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సిరికొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ మాజీ చైర్మన్ గంగారెడ్డి, పిలిఫ్, భూషణ్ రెడ్డి, చిన్న గంగారెడ్డి, నాగెల్లి రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విజయోత్సవ ర్యాలీ

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)** పదేండ్ల కుటుంబపాలన నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనను తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పాత బస్టాండ్ నేతన్న చౌక్ నుండి అంబేద్కర్, గాంధీ చౌక్ వద్దకు చేరుకుంది. అనంతరం కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలన సంబరాల్లో భాగంగా ఈ విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు తీసుకువచ్చి ఒక్కొక్కటిగా నెరవేర్చుతుందని, అలాగే రైతన్నలకు నేతన్నలకు, గీతన్నలకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నెరవేర్చుతు ందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ముందుకు వచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు సబ్సిడీ, రైతులకు రుణమాఫీ, లాంటి అనేక పథకాలను




అమలు చేసిందని సంక్షేమ పథకాలపై వివరించారు. రైతుల వద్ద కొనుగోలులో ఎక్కడా జాప్యం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వందేనన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వంద ేనన్నారు. గత బి,ఆర్,ఎస్ పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయి ందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యచైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, ఆకునూరి బాలరాజు, కూరపాటి శ్రీశైలం, ఆడెపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ విశ్వకేక్ జోన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 04 ( జనంసాక్షి )** :కరీంనగర్ పట్టణ పరిధి లోని జగిత్యాల రోడ్డులో ఉన్న ప్రముఖ “విశ్వ కేక్ జోన్ “ (స్కూప్స్ ) బేకరీలో శుక్రవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో లక్షలాది రూపాయల విలువైన సామగ్రి దగ్ధమైంది.షాపు యజమాని మర్రిశెట్టి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 10:30 గంటలకు బేకరీని మూసివేసి వెళ్లగా, శుక్రవారం ఉదయం 8:00 గంటల సమయంలో షాపుపైన ఉండే వర్కర్ మహేష్ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కిందకు వచ్చి చూశాడు. ఆ సమయంలో బేకరీ నుండి దట్టమైన పొగలు రావడాన్ని గమనించి, వెంటనే షట్టర్ తెరిచి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే,




అప్పటికే షాపులోని సెంట్రల్ ఏసీ లు, సాధారణ ఏసీ , 6 ఫ్రిడ్జ్‌లు, కంప్యూటర్ సిస్టమ్స్, డిస్‌ప్లే గ్లాస్‌లు,ఫర్నిచర్ పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 28,80,000/- వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు.ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. బాధితుడు మర్రిశెట్టి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ 3-టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయకుంటే రైతులతో కలసి అలీసాగర్ గేట్లు ఎత్తుతాం

ఎడపల్లి, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) : నిజాంసాగర్ లో సరిపడా నీళ్లు ఉన్నప్పటికీ దిగువ ఆయకట్టు రైతులకు నీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అయితే రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయాలని లేకుంటే రైతులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో అలీ సాగర్ గేట్లు ఎత్తుతామని భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ మోహన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం అలీ సాగర్ రిజర్వాయర్ వద్ద వడ్డీ మోహన్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు తాగునీటికి,





సాగునీటికి సరిపడా ఉన్నప్పటికీ, రైతులకు సాగునీరు అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. అలీసాగర్ రిజర్వాయర్ ద్వారా డి 46, డి 47, డి 49 వరకు మాత్రమే సాగునీరు అందిస్తున్నారని అయితే దిగువ ఆయకట్టు ప్రాంతమైన నవీపేట్ మండలం రైతులు, బోధన్ రూరల్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని ఆరోపించారు. సాగునీరు అందక రైతులు నోటికొచ్చిన పంటను నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతుల కష్టాలను, ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి, న్యాయం చేయాలని రానున్న 48 గంటల్లో అలీసాగర్ ప్రాజెక్టు నుంచి కిందికి సాగునీరు విడుదల చేయకపోతే, అలీసాగర్ ప్రాజెక్టు పైనే టెంట్లు వేసుకుని రైతులతో కలిసి ధర్నాకు కూర్చుంటామన్నారు. రైతులకు సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని బోధన్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ వడ్డీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బీజేపీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్, తానాకలాన్ సర్పంచ్ గెంటె అలేఖ్య శ్రీనివాస్, సూర కిరణ్, కూరెళ్ళ శ్రీధర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్


**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 జనం సాక్షి** :నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని శుక్రవారం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు, గతంలో పలువురు వ్యక్తులకు గంజాయిని విక్రయించినట్లు ఆరోపణలు ఉన్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టి అతన్ని అరెస్ట్ చేయడం జరిగిందని రూరల్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం అరెస్టయిన నిందితుడిపై గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని,ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలోని దేవునిపల్లి, సదాశివనగర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ వన్ టౌన్, త్రీ టౌన్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు

# నిమ్స్ లో అత్యవసర వైద్య చికిత్సకు ఎల్వోసీ అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 జనం సాక్షి** :నియోజకవర్గంలో పేదవారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన వారికి ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళు తున్నట్లు తెలిపారు. నగరంలోని వర్ని రోడ్ కు చెందిన సుధీర్ సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీ బీ నగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటు వచ్చాయన్నారు. పేదలు దీర్ఘకాలిక వైద్య సమస్యలు ఉన్నవారు, అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**బాల్కొండ న్యూస్ 4 సెప్టెంబర్ (జనం సాక్షి)**నిజాంబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టములు పురస్కరించుకొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉదయం నుండి బాల్కొండ మండల కేంద్రంలో యాదవ సంఘం నేతృత్వంలో స్వామివారి యొక్క మరి పల్లకి సేవా ఉట్టి గొట్టే కార్యక్రమం నృత్యాలతో మహిళా మణులు గ్రామ పలు వీధుల గుండా మరి ఈ యొక్క వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలోభక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ నామాన్ని పలుకు.తు సంబరాలు అంబరాన్ని. ఆంటీనవి

## రుద్రంగిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**రుద్రంగి సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీకృష్ణుని శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల చైర్మన్ బాబు నంబియార్ మాట్లాడుతూ ప్రతి ఏటా పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలను పిల్లలకు నేర్పాలనే ఉద్దేశంతో ప్రతి పండుగను పాఠశాలలో జరుపుతున్నామని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఎన్నో గొప్ప విషయాలను తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లతిక, పాఠశాల ఇంచార్జ్ నరిగే విజయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన ఇందుర్తి ఉపాధ్యాయుడు ఓదెలు కుమార్



**చిగురుమామిడి సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**సెప్టెంబర్ 5న శ్రీడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమును పురస్కరించుకొని జాతీయస్థాయిలో ఎన్ .వి. రావు ఫౌండేషన్ వారు ఉమ్మడి రాష్ట్రం (తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ )లో విద్యా రంగంలో విశిష్ట సేవలు చేసిన ఉపాధ్యాయులకు సన్మానం చేయాలనే సంకల్పంతో ఓదెలు కుమార్ ను తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం జరిగిందని,ఆహ్వాన పత్రికను పంపించినట్లు తెలిపారు.ఓదెలు కుమార్ స్టేట్ రిసోర్స్ పర్సన్ వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు చేస్తూ ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలను బోధించడం ఇతనికి వెన్నుతో పెట్టిన విద్య.ఈ సన్మానంను ఆదివారం 6న నెల్లూరు జిల్లాలో ఉంటుందని ఫౌండేషన్ ఛైర్మెన్ లీలా కృష్ణ మోహన్ వివరించడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఐఎఎస్ అధికారి లక్ష్మీకాంతం,మంగళ గిరి విద్యాధికారి బాబు,డైట్ ప్రిన్సిపాల్ పి రమేష్ పాల్గొంటారని వివరించారు.ఈ అవార్డు ఎంపిక పట్ల పాఠశాలప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి జయప్రద, గ్రామ సర్పంచ్ నరేందర్, ఉపసర్పంచ్ అనిల్ కుమార్ ,గ్రామ ప్రముఖులు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి



**ఇందల్వాయి సెప్టెంబర్ 4 జనం సాక్షి**రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపిస్తూ ఇందల్వాయి మండల కేంద్రంలోని సహకార సంఘం ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, అలాగే గన్నారం గ్రామంలో సహకార సంఘం సొసైటీ గోదాంకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు, గన్నారం ముఖద్వారం వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు రద్దు చేయాలని డిమాండ్ చేశారు, గతంలో కేసీఆర్ సర్కార్ అందించిన విధంగానే యూరియాను అందించాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, తక్షణమే రైతులకు ఎటువంటి షరతులు లేకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఇందల్వాయి, గన్నారం, చంద్రన్ పల్లీ గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు, రెండు నిమిషాలలో 9 బస్తాల యూరియాను యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆన్లైన్ బుకింగ్ ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగారాం, వార్డు సభ్యులు గణేష్, రాజు, మహేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** శుక్రవారం రోజు కరీంనగర్ – సంతోష్ నగర్ లోని శ్రీ సంతోషిమాత కొలువైవున్న మహిమాన్విత దివ్య క్షేత్రం. 'శ్రీ సంతోషీ మాత దేవాలయం' వరలక్ష్మీ వ్రత వేడుకలతో జనసంద్రంగా మారింది. శ్రావణ శుక్రవారం, శ్రీ వరలక్ష్మీ వ్రత పూజ భక్తిశ్రద్ధలు, సంప్రదాయ వైభవం మధ్య ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. వరలక్ష్మీ



వ్రత వేడుకలను పురస్కరించుకుని ఉదయం 7:30 గంటలకు అమ్మవారి ప్రత్యేక అలంకరణలు చేసి, ఘనంగా మహా హారతి నిర్వహించారు. ప్రధాన వేడుకగా వరలక్ష్మీ వ్రతము, సామూహిక కుంకుమార్చన, హోమము, కార్యక్రమాలను అత్యంత భక్తిప్రపత్తులతో చేపట్టారు. మహిళా భక్తుల సందడితో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ... శ్రీ సంతోషిమాత దేవాలయంలో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటే సకల సంపదలు, అష్టైశ్వర్యాలు, ఇంటింటా సుఖశాంతులు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసి మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమంలో 1000 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శిరంగు సత్యనారాయణ, కోశాధికారి భోగ పరమేశ్వర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## 2029 లక్ష్యం తెలంగాణలో బీజేపీ అధికారం



**గంభీరావుపేట, సెప్టెంబర్ 4, జనం సాక్షి:**బీజేపీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి 2029లో తెలంగాణలో అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచే యాలని జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఉడువుల యాదగిరి పిలుపునిచ్చారు.బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు .సమావేశాని కి ముఖ్యఅతిథిగా హాజరైన యాదగిరి కార్యకర్తలకు పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించాలన్నారు .ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి ఐక్యతే విజయానికి పునాది అని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.2029 లక్ష్యం.. బీజేపీ అధికారం" అనే నినాదంతో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మహేష్, బండ దేవయ్య, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ధార్మిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్య నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఆర్ వసంత ఎంపిక

**గంభీరావుపేట, సెప్టెంబర్ 4, జనం సాక్షి:**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఆర్. వసంత ఎంపికయ్యారు. బాలికల విద్యాభివృద్ధి, పాఠశాల ప్రగతి, విద్యార్థినుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సర్వతోముఖ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆర్. వసంతను ఘనంగా అభినందించారు.ఆర్. వసంత 2006లో హుస్నాబాద్‌లో (ఇంగ్లిష్) ఉపాధ్యాయురాలిగా తన విద్యా సేవలను ప్రారంభించారు. అనంతరం 2013లో గంభీరావుపేట కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థినుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఆమె సమర్థవంతమైన నాయకత్వం, పర్యవేక్షణతో పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోందని సిబ్బంది తెలిపారు.బాలికల విద్యకు ప్రాధాన్యంగ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికల్లో విద్యపై అవగాహన పెంచడంతో పాటు చదువును మధ్యలోనే మానేసే విద్యార్థినులను తిరిగి పాఠశాలకు తీసుకురావడంలో వసంత ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. బాల్యవివాహాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,



బాలికల హక్కుల పరిరక్షణకు అండగా నిలిచారు. బాలికలకు ఎదురయ్యే సమస్యలపై ధైర్యంగా స్పందిస్తూ వారికి న్యాయం జరిగేలా కృషి చేశారని పేర్కొన్నారు.ఫోక్సో కేసు విషయంలోనూ బాలికల పక్షాన నిలిచి, వారికి అండగా ఉంటూ సంబంధిత అధికారుల సహకారంతో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారని తెలిపారు. బాలికల భద్రత, హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారని సిబ్బంది కొనియాడారు.

విద్యా ఫలితాల్లోనూ ముందంజ ఆర్. వసంత పర్యవేక్షణలో గంభీరావుపేట కేజీబివి విద్యార్థినులు వార్షిక పరీక్షల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థినుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖాన్ అకాడమీ పోటీల్లోనూ కేజీబివి విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు.విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లోనూ విద్యార్థినులు ముందుండేలా ఆమె ప్రోత్సహి స్తున్నారు . ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి, ఆ ప్రతిభకు అనుగుణంగా అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని సిబ్బంది పేర్కొన్నారు .సిబ్బంది, విద్యార్థినులతో సత్సంబంధాలుతోటి సిబ్బంది, విద్యార్థినులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం లో ఆర్. వసంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యార్థినుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడంతో పాటు వారి చదువు, ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు.బాలికల సర్వతోముఖ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఆర్. వసంతకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు దక్కడం పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థినులందరికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ అవార్డు ఆమె విద్యాసేవలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులోనూ బాలికల విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# శంకరపట్నంలో బిజెపి ధర్నా

- కాంగ్రెస్ అరాచకాలకు కౌంట్‌డౌన్ మొదలైంది..
- ప్రజలే గుణపాఠంచెబుతారు
- బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ తీవ్ర హెచ్చరిక

**శంకరపట్నం సెప్టెంబర్ 4 జనంసాక్షి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులు, కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ అరాచకాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై, మహనీయుడు సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు చల్లిన ఘటనతో పాటు నల్గొండ జిల్లాలో బీజేపీ క్యాంపు కార్యాలయం, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడులను నిరసిస్తూ శు క్రవారం శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు దిగుతోందని ఆరోపించారు. బీజేపీ కార్యాలయాలపై దాడులు చేయడం, సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించడం ప్రజాస్వామ్యానికి, సామాజిక గౌరవానికి విరుద్ధమని అన్నారు. నల్గొండ ఘటనలో బీజేపీ



జిల్లా అధ్యక్షుడి తల్లి గాయపడటం దారుణమని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనిల్ మాట్లాడుతూ.. "బీజేపీ సహనాన్ని చేతకానితనంగా భావించవద్దు. హద్దులు దాటితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ, ఇప్పుడు ప్రతిపక్షాలపై దాడులకు దిగుతోంది. తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. బీజేపీ ఉద్యమానికి సిద్ధమైతే కాంగ్రెస్‌కు రాజకీయంగా మనుగడ కష్టమే" అని హెచ్చరించారు.ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతీకార రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం మానుకోవాలని, పాలనపై దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులను ఇకపై సహించబోమని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, మాజీ ఎంపీపీ దొంగల రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసరపు నరేందర్, సర్పంచులు వెన్నం మల్లేశం, కొయ్యడ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ జంగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్‌రావు, నాయకులు ఎలుకపల్లి సంపత్, రాసమల్ల శ్రీనివాస్, గౌరవేణి శ్రీనివాస్, బిజిలి సారయ్య, బోడ తిరుపతిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చర్ల అనిత, యువ మోర్చా అధ్యక్షుడు బొజ్జ సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 04(జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వంటా వార్పు నిర్వహించారు.

కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల నిధులను సైతం సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు దేవస్థానములో నూతన మొబైల్ టవర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఇండస్ టవర్స్ సంస్థచే ఏర్పాటుచేసిన నూతన మొబైల్ టవర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మొబైల్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా దేవస్థానమునకు విచ్చేసే భక్తులకు,స్థానిక ప్రజలకు మెరుగైన మొబైల్ నెట్‌వర్క్ మరియు కమ్యూనికేషన్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో అంజనా రెడ్డి,సర్పంచ్ ఆదిరెడ్డి దేవాలయ,ఇండస్ టవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**మల్యాల సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**

మల్యాల మండలం సర్వపూర్ గ్రామంలోని సయవేణి లత శ్రీశైలంల ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి దంపతులకు ఎమ్మెల్యే తరఫున కనుక అందజేశారు.సొంతిల్లనే కల నెరవేర్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సయవేణి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, యూవజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి,పాక్స్ చైర్మన్ నేరెళ్ల సతీష్ రెడ్డి,మ్యాక లక్ష్మణ్,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి,బండి రవిగౌడ్,బివి రమణ,కిషన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బోయినపేట్ ను విస్మరిస్తున్న విద్యుత్ అధికారులు..!

- సమస్యలు పరిష్కరించకుంటే విద్యుత్ ఆఫీసు ముట్టడిస్తాం.. నిరాహార దీక్షకు వెనుకాడం
- కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి హెచ్చరిక

మంథని, సెప్టెంబర్ 04, (జనంసాక్షి ):



పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలోని బోయినపేట్ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహారస్తున్నరని మున్సిపల్ ఆరోవార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ కోరారు. ఇళ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను తొలగించి నిర్మాణ పనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై ఉందన్నారు. బోయినపేటలోని కొన్ని వాడల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు చిమ్మచీకటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని శ్రీలతక్రాంతి అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాత్రి వేళల్లో బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. చీకటి కారణంగా విషపూరితమైన పాములు, ఇతర ప్రాణుల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయని, మరికొన్ని చోట్ల పాత ఇనుప స్తంభాలు ఉండటంతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వర్షాలు, ఈదురుగాలులు, గాలిదుమారాల సమయంలో బలహీనంగా ఉన్న స్తంభాలు విరిగిపడితే పెద్ద ప్రమాదం జరిగి అధిక ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సమస్యను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. బోయినపేటకు వెళ్లే ప్రధాన రహదారి అయిన పాత కట్టపై విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రహదారి మొత్తం చీకటిగా మారుతోందని కౌన్సిలర్ తెలిపారు. ఈ మార్గంలో నిత్యం అనేక మంది ప్రజలు ప్రయాణిస్తుంటారని, సరైన వెలుతురు లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బోయినపేటలో విద్యుత్ సమస్యలు ఒక్కరోజులో ఏర్పడినవి కాదని, చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శ్రీలతక్రాంతి అన్నారు. సమస్యలను పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశాల్లో అధికారులు ఇకనైనా నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోయినపేట ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని పోతరవేని శ్రీలతక్రాంతి హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు కలిగే పరిస్థితులు ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆమె కోరారు. బోయినపేటలోని అన్ని వాడలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యుత్ స్తంభాలు, తీగలు, వీధి దీపాలు, మీటర్ కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను గుర్తించి సమగ్రంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు..

## - బుకింగ్ తెరిచిన నిమిషాల్లోనే స్టాక్ ఖాళీ



**కోనరావుపేట (జనంసాక్షి):**
వానాకాలం సాగు పనులు ఊపందుకున్న వేళ యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.యూరియా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండగా, స్టాక్ అందుబాటులోకి వచ్చిన వెంటనే బుకింగ్ కోసం రైతులు పోటీపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో బుకింగ్ ప్రారంభించిన కొద్ది నిమిషాల్లోనే స్టాక్ పూర్తయిపోతోందని రైతులు ఆరోపిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు ఉన్న రైతులు బుకింగ్ చేసుకోగలుగుతున్నప్పటికీ, సాధారణ ఫోన్లు వినియోగించే చిన్న, సన్నకారు రైతులు బుకింగ్ ప్రక్రియ తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.పంటలు వేసి నెల, రెండు నెలలు గడుస్తున్నా అవసరమైన సమయంలో యూరియా అందకపోవడంతో పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.యూరియా కొరత లేదని అధికారులు, నాయకులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడా సులభంగా అందుబాటులోకి రావడం లేదని రైతులు అంటున్నారు. కొన్నిచోట్ల బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

సాగు చేయాలా.. యూరియా కోసం తిరగాలా?":
యువరైతు కస్తూరి మధుకర్
రైతులకు యూరియా అనేది సాధారణంగా కొనుగోలు చేసే వస్తువు కాదని, పంట ఎదుగుదలలో కీలకమైన వ్యవసాయ ఇన్పుట్ అని రైతులు చెబుతున్నారు. సరైన సమయంలో యూరియా అందకపోతే పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని, దీంతో చివరికి నష్టపోయేది రైతేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుకింగ్ విధానం ద్వారా యూరియా పంపిణీ పారదర్శకం గా, సులభంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు బుకింగ్ కావడం లేదని, స్టాక్ అందుబాటులో లేదని ఎదురుచూడాల్సి వస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు.

గతంలో నేరుగా యూరియా రైతులకు అందేది : యువ రైతు మంగిలి పెల్లి సత్తయ్య
గత ప్రభుత్వ హయాంలో తమకు యూరియా నేరుగా అందేదని, ప్రస్తుతం బుకింగ్ విధానం కారణంగా అదనపు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. యూరియా కోసం రైతులు వరుసలో నిలబడే పరిస్థితి, మొబైల్లో బుకింగ్ కోసం పోరాడే పరిస్థితి రావడం వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలకు అద్దం పడుతోందని వారు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రైతులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు ముందుగానే అందుబాటులో ఉంచాలని, బుకింగ్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని, చిన్న మరియు సన్నకారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



## చిన్న వయసులోనే సేవాభావం

**- నేపాల్ వరద బాధితుల కోసం చిన్నారి మధులిక సహాయం**

**- తాను పొదుపు చేసుకున్న రూ.3800 అందజేత**

**రామడుగు (జనంసాక్షి):**
చిన్న వయసులోనే సేవాభావాన్ని చాటుతూ చిన్నారి మధులిక నేపాల్ వరద బాధితుల సహాయం కోసం తన కిడ్‌బ్యాంకులో పొదుపు చేసుకున్న రూ.3800లను విరాళంగా అందించింది.నేపాల్‌లో వరదల కారణంగా ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మధులిక చలించిపోయింది. కష్టాల్లో ఉన్న వారికి తన వంతు సహాయం చేయాలని భావించి, తాను దాచుకున్న పొదుపు నుంచి యునిసెఫ్ ద్వారా విరాళం అందించాలని స్వయంగా నిర్ణయించుకుంది. చిన్నారి మధులిక తీసుకున్న ఈ నిర్ణయాన్ని కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా మధులిక మాట్లాడుతూ:"కష్టాల్లో ఉన్న పిల్లలకు నా చిన్న సహాయం ఉపయోగపడాలని కోరుకుంటున్నాను. మన దగ్గర ఉన్నదాంట్లో కొంచెం పంచుకుంటే ఎవరికైనా సహాయం అవుతుంది."అని తెలిపింది.చిన్న వయసులోనే ఇతరుల కష్టాల పట్ల స్పందించి, తన పొదుపు డబ్బును సహాయం కోసం అందించిన మధులిక చర్య ఇతర చిన్నారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ మండలానికి గతంలో రద్దు కాబడి మంజూరైన 76 ఇండ్లను త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు. సిమెంట్‌లో కూడా 100 రూపాయల వరకు రాయితీ లభిస్తుందని దానిని కూడా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా గతంలో బేస్మెంట్ స్థాయి, లెంటల్ లెవెల్ స్లాబ్ వరకు, మధ్యలో ఆగిన ఇండ్ల యజమానులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. వారికి కూడా చేసుకున్న పనిని తీసివేసి మిగతా డబ్బులు ఇందిరమ్మ ఇండ్లలోని లెవల్ మాదిరిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి మంచి రోజులలో ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసుకోవాలని కోరారు. రెండవ విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కూడా ఇదే నెలలో చివరి వారం వరకు పూర్తి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉష్రశ్రీ, నాయకులు సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు, జెల్ల రవి, జెల్ల గణేష్, షేక్ సమ్మద్, సాయికృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

**- 108 కమలాలతో అర్చన, భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు**



వేములవాడ (జనంసాక్షి):
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా విశేష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. పూర్వం సంస్కృత పాఠశాలగా విరాజిల్లిన పవిత్ర ప్రాంగణంలో కొలువుదీరిన లక్ష్మీదేవికి వేదోక్తంగా శాస్త్రోక్త పూజాదికాలు నిర్వహించారు.వేదమంత్రోచ్చారణల నడుమ విశేష సేవలు తెల్లవారుజామున బ్రాహ్మీ ముహూర్తంలో అమ్మవారికి మంగళస్నానం, అభ్యంగన స్నానము ఆచరింపజేసి ఘనంగా మహాభిషేకం జరిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ ప్రత్యేక హోమ కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరంసామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఒక మహిళా భక్తురాలు 108 కమలాలను సమర్పించి, అష్టోత్తర శతనామాలతో విశేష అర్చన జరిపించారు.ఆలయానికి తరలివచ్చిన మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీర, సారె, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పసుపు, కుంకుమలు, వాయినాలు అందజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈవో జయకుమారి, ఆలయ పీఆర్వో పెరుక శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు పూజిత, వెంకటలక్ష్మి, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం అంతర్గాం మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, మౌలిక వసతులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సూచించారు




## బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 04, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం చేసిన పలువురి బిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం సెప్టెంబర్ 01 నుండి 30వ తేది వరకు పాటు పోలీస్ అధికారులు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగించరాదని తెలిపారు. కావున ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## శ్రీమదేలేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి :



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం 7వ డివిజన్ పరిధిలో నిర్వహించిన శ్రీమదేలేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ రమాదేవి-శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు కార్యక్రమంలో గాజుల మార్క్!

- ఎంతటి వారైనా కూల్చాల్సిందే! రెండవ వార్డులో రోడ్డు వెడల్పు కార్యక్రమం!
- సుల్తానాబాద్ మున్సిపల్ లో తనదైన ముద్ర! ఎమ్మెల్యే ఆదేశం!!! గాజుల ఆచరణ!



సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ లో రోడ్డు వెడల్పు కార్యక్రమం ఉందంటే దానికి కచ్చితంగా గాజుల మార్క్ అవసరం.గాజుల రాజమల్లు లేనిదే ఏ పని జరగదు. అంత సాహసం చేసేవారు లేరు.చివరికి ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సైతం గాజులకు ఫోన్ చేయాల్సిందే. ఇంత ఎందుకు జరుగుతుందంటే,సుల్తానాబాద్ మున్సిపల్ దినదిన అభివృద్ధి చెందుతోంది. దానికి అనుగుణంగా పట్టణంలో రోడ్ల వెడల్పు, ప్రజలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, సుల్తానాబాద్ పట్టణాన్ని సువిసాల పట్టణంగా తీర్చిదిద్దాలంటే, మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడద్దు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నిర్వహించి తద్వారా సిసి రోడ్లు నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత గాజుల రాజమౌళికే దక్కుతుంది. ఎంతటి ప్రజా ప్రతినిధి అయినా కానీ ప్రజలకు తలోగాల్సిందే, కానీ గాజుల రాజమల్లు మాత్రం దూర దృష్టితో ఆలోచించి పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి తద్వారా,పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న ఏకైక ఆకాంక్ష ఆయనలో ఉంటుంది.ఇంత పట్టుదల కార్యదీక్షత ఎందుకంటే రాజకీయ అనుభవం, ప్రజాక్షేత్రంలో ప్రజలకు ఏదైనా చేయాలన్న గొప్ప ఆలోచన ఆయన మదిలో మెలుగుతూనే ఉంటుంది. ప్రజల జీవన పరిస్థితుల్లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న నేటి సమాజంలో, ప్రజా సమస్యలపై స్పందించి, ఎంతటి కార్యాచరణ అయినా సరే దాన్ని సాధించడంలో గాజుల రాజమల్లుకు సాటి మరి ఎవరు లేరనేది జగమెరిగిన సత్యం.ఒకానొక సందర్భంలో ఎమ్మెల్యే విజయరమణారావు సైతం గాజులకు ఫోన్ చేసి రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు నాంది పలకాలని సూచించడం ఒక ఎత్తు అయితే,ఆచరణలో పెట్టడంలో గాజుల ముందు ఉంటారనేది జగమెరిగిన సత్యం. ముందుగా ప్రజలు తమకు నష్టం జరుగుతుందని అనుకున్నా కానీ తర్వాత మాత్రం తమకు మంచే జరిగిందన్న జగమెరిగిన సత్యాన్ని గుర్తిస్తున్నారన్నది నిజం.సుల్తానాబాద్ మున్సిపల్ లో ప్రజల అవసరాలను గుర్తెరిగి దూర దృష్టితో ఆలోచించి గత కొంతకాలంగా సుల్తానాబాద్ పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతున్న గాజుల రాజమల్లు సేవా భావం గొప్పదని పలువురు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ నేతగా ఉన్నామా అని గుర్తించే నేటి రోజులలో రాజకీయాలకు ఒక సార్ధకత అనేది ఉండాలన్నది గాజుల అభి మతం.గతంలో ఉన్నటువంటి తన రాజకీయ అనుభవాన్ని దూరాదృష్టితో ఆలోచించి సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందంటే కేవలం గాజుల రాజమల్లు చొరవనే అనేది నిజం. ఎంతోమంది రాజకీయ నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా సమస్యలపై స్పందించిన నాయకుడు లేడు. స్వార్థం డబ్బు అనేది తమ మదిలో ఉన్నప్పటికీ,డబ్బు శాశ్వతం కాదు అనేది నిరూపించడానికి ఎవరో ఒక ప్రజా ప్రతినిధి పుట్టుతాడు అనేది సత్యం. అదే రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లయ్య. అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్న గాజుల రాజమల్లు తన వార్డు రెండులో రోడ్డు వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుండి ప్రజాదరణ పొందుతున్నారనేది జగమెరిగిన సత్యం.

## బోధన్ లో ఘనంగా ప్రజాప్రభుత్వ 1000 రోజుల సంబరాలు

### కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆరు గ్యారెంటీల అమలు

### టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్




**బోధన్, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అయితే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, బోనస్, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తున్న ఏకైక సర్కారు కాంగ్రెస్ మాత్రమే అనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బోధన్ పట్టణ అధ్యక్షులు దాము గారు, బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, పాషా, నాయకులు హరికాంత్ చారి, రమేష్ గౌడ్, పల్లెన్న, కాన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, బోధన్నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురి ఎంపిక





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు సుల్తానాబాద్ జీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.రత్నాకర్రెడ్డి, పెరుకపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు ఎం.మునికుమార్, గర్రెపల్లి జడ్పీహెచ్ఎస్ సోషల్ అసిస్టెంట్ పట్టెం వెంకటేశం ఎంపికైనట్లు సుల్తానాబాద్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్య తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారు పురస్కారాలు అందుకోనున్నట్లు పేర్కొన్నారు.అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు ఎంఈవోతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## వాహనాల తనిఖీలో ఓ ద్విచక్ర వాహనానికి 151 చాలాన్లు

**- సిఐ బి.శ్రీనివాస్ కౌన్సిలింగ్ తో 31 చలాన్లు చెల్లించిన వాహనదారుడు**

పెద్దపల్లి,సెప్టెంబర్ 04(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేయగా తనిఖీలలో భాగంగా ఒక ద్విచక్ర వానదారుని ఆపగా వాహనాన్ని చెక్ చేయగా ఆ వాహనంపై 153 చలానాలు పెండింగ్లో ఉండగా ట్రాఫిక్ సిఐ బి శ్రీనివాస్ అట్టి వాహనదారునికి కౌన్సిలింగ్ ఇవ్వగా అందులో స్వచ్ఛందంగా 31 చలానాలు కట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించగలరని చలనలను పడకుండా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు.




గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టత, కృష్ణ తత్వం, ఆయన బోధించిన ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను వివరించారు.6వ,7వ,2వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.1వ తరగతి విద్యార్థి డి .సాయి శ్రీమాన్ జగన్నాథ స్వామి వేషధారణలో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాడు.

విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ఆద్యంతం ఆధ్యాత్మిక,సాంస్కృతిక వాతావరణంలో సాగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు,శ్రీకృష్ణుని జీవితం, బోధనలు పరిచయం అవుతాయని, భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

## పెద్దపల్లి పట్టణంలో పట్ట పగలే ఓ ఇంట్లో చోరీ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :**

పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట ప్రాంతంలో ఓ ఇంటిని పట్టపగలే దొంగతనం జరిగింది.19వ వార్డులో చంద్రగిరి సురేష్ కుటుంబ సభ్యులు పనిమీద బయటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లోకి గుర్తుతెలియని దుండగులు ప్రహరీ గోడ దూకి ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడిన దుండగులు 40 వేల చిట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ భగ్గు

## 420 హామీలు.. ఆరు గ్యారెంటీల అమలులో విఫలం: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

### అభివృద్ధి పనులు నిలిచిపోయాయంటూ నియోజకవర్గ స్థాయిలో వంటావార్పు

నిజాంసాగర్, సెప్టెంబర్ 4(**జనంసాక్షి**):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనను నిరసిస్తూ జుక్కల్ నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.
కార్యక్రమానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ముజీబొద్దీన్, మాజీ ఎంపీపీ జ్యోతి దుర్గారెడ్డి. సొసైటీ చైర్మన్లు కయ్యం నరసింహారెడ్డి, వాజిద్ అలీ, హాజరయ్యారు. నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వడ్డీలేని రుణాలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, కేసీఆర్ కిట్‌తో పాటు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.



**వంతెనల నిర్మాణంపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాంసాగర్ మండల కేంద్రంలో రూ.25 కోట్లతో వంతెన నిర్మించిన విషయాన్ని నాయకులు గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా అచ్చంపేట, గురుకుల, నవోదయ, మోడల్ పాఠశాలలకు వెళ్లే మార్గంలోని చిన్నపూల్ వంతెన, నాగమడుగు వంతెన నిర్మాణాలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గతంలో మంజూరైన రూ.8.50 కోట్ల సెంట్రల్ లైటింగ్ పనులు కూడా నేటికీ పూర్తికాలేదని అన్నారు. గున్కుల్?నిజాంసాగర్ వంతెన, సింగీతం వాగులో వంతెన పనులు సైతం నిలిచిపోయాయని విమర్శించారు. ఆయా వంతెనల వద్ద త్వరలోనే ప్రత్యేకంగా వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు.

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం**
అభివృద్ధి పనులను విస్మరించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండగడతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. హామీల అమలు, పెండింగ్ అభివృద్ధి పనుల సాధన కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు మహిళలతో కలిసి బతుకమ్మ, డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం వంటావార్పు చేపట్టారు. కార్యక్రమంలో నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాల పేరిట దందాలు చేస్తే ఊరుకోం

**- అంబేద్కర్ భవనం పేరుతో రూ.30 లక్షల వసూళ్లు**

**- మహనీయులు ఆశయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం**




పెద్దపల్లి, సెప్టెంబర్ 04(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రూ.5 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరైతే,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం పేరును అడ్డుపెట్టుకొని బొంకూరి మధు అనే వ్యక్తి స్థానిక మార్వాడీ వ్యాపారి ఆనంద్ లావోటీ నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి ఆ స్థలాన్ని అక్రమంగా లీజుకు ఇచ్చారని మహనీయులు ఆశయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొంకూరి కైలాసం మాట్లాడుతూ గతంలో ఈ అక్రమంపై పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విచారణలో,తాను తీసుకున్న డబ్బులను ఐదు రోజుల్లో తిరిగి చెల్లిస్తానని మధు స్వయంగా ఒప్పుకున్నప్పటికీ,ఆ తర్వాత మాట మార్చి పోలీసు కమిషనర్ కు,సీఐలతో పాటు తమపైనే లాయర్ నోటీసులు పంపించడం ఆయన బరితెగింపునకు నిదర్శనమని మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లింగమల్ల శంకరయ్య ఒక సొసైటీని ఏర్పాటు చేసి తోటి ఉపాధ్యాయుల నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని,చందాలు ఇవ్వడానికి నిరాకరించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ సిద్ధాంతాలకు, సంఘాల ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ,పలువురు ఉన్నతాధికారులపై నిందలు వేస్తూ,పలు కార్యక్రమాల పేరిట ప్రజల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.350 వసూలు చేస్తున్న ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మొత్తం భూ అక్రమాలపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని,లీజు పేరిట కాజేసిన రూ. 30 లక్షలను రికవరీ చేసి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో సెప్టెంబర్ 7 నుండి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహనీయులు ఆశయ సంఘం పట్టణ అధ్యక్షులు కండే కరుణాకర్,కుక్క రవి,తేరి బాలకృష్ణ గుడివేల రవి పాల్గొన్నారు.



## ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలు ఎక్కడ.?

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**- 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో మహిళా సదస్సు - నిరసన, వంటావార్పు**

పెద్దపల్లి,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలంతా కలిసి రోడ్డుపైనే కూరగాయలు తరిగి వంటావార్పు నిర్వహించారు. రెండు గంటల పాటు ఆటపాటలు, బతుకమ్మ పాటలతో పాటు ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ఎత్తిచూపే పాటలు పాడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అమలయ్యాయని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు,వికలాంగులు, ఒంటరి మహిళలకు పెంచుతామని చెప్పిన పెన్షన్లు, విద్యార్థినీలకు స్కూటీలు, కల్యాణలక్ష్మి–షాదీముబారక్ మొత్తాన్ని పెంచుతామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను ఒక్కొక్కటిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిజాంసాగర్ మండలానికి చెందిన ఇద్దరు

**సమత, అజయ్‌కుమార్‌లకు అరుదైన గౌరవం..**

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానం**

నిజాంసాగర్, సెప్టెంబర్ 4(జనంసాక్షి):
కామారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో నిజాంసాగర్ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న బి. సమత, బంజేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న ఎ. అజయ్‌కుమార్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వీరిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఒకే మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

**రేపు జిల్లా కేంద్రంలో సన్మానం**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో బి. సమత, ఎ. అజయ్‌కుమార్‌లను ఘనంగా సన్మానించనున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సమత, అజయ్‌కుమార్‌లకు నిజాంసాగర్ మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వీరి సేవలు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## స్నేహ పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**భిక్కనూరు సెప్టెంబర్ 04 (జనం సాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థ స్నేహ పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నారులు విద్యార్థులు శ్రీకృష్ణుడు రాధా గోపికల వేషధారణలతో అలరించారు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణుని జీవిత విశేషాలను జన్మాష్టమి పండగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించారు, ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారావు, ప్రిన్సిపల్ పద్మజ, అకాడమిక్ ఇన్చార్జి ఎం.డి. సలీం, మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన భక్తిభావాన్ని పెంపొందించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు, చిన్నారుల చిరునవ్వులతో శ్రీకృష్ణుని ఆశీస్సులతో జన్మాష్టమి వేడుకలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించి విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :



పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్నారి కృష్ణులు మరియు రాధల వేషధారణలో అలంకరించుకోవడంతో ప్రాంగణం గోకులలా వెలుగొందింది. ప్రిన్సిపాల్ వాణి శ్రీకృష్ణుని ధర్మం మరియు స్నేహ భావాల ప్రాముఖ్యతను వివరిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా అద్భుతమైన శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక నాటికలు మరియు ఉత్కంఠభరితమైన ఉట్టి కొట్టే కార్యక్రమం ఎంతగానో ఆకట్టు కున్నాయి. విద్యార్థులు మానవ పిరమిడ్లను ఏర్పరచి ఉట్టిని పగలగొట్టగా, అందరి కేరింతలతో ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించు కుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ఊరేగింపులు.. ఉట్టి కొట్టే కార్యక్రమాలతో సందడిగా గ్రామాలు**



**సిరికొండ, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో పెద్దవాల్గొట్, చిన్నవాల్గొట్, కుర్ధుల్‌పేట్, కొండూర్, తాళ్ల రామడుగు, గడ్కోల్ గ్రామాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, ఊరేగింపులు నిర్వహించారు.శ్రీకృష్ణుడి విగ్రహాలను అలంకరించి గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహించడంతో ఆయా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థనలు చేశారు.జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువత ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీపడగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. భజనలు, కీర్తనలతో గ్రామాలు మార్మోగాయి.చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఘనంగా శోభాయాత్ర

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04, ( జనం సాక్షి)**

నగరంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ మురళీ కృష్ణ మందిరంలో 'సుందర్ సత్సంగ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులతో నిర్వహించిన శోభాయాత్ర ఘనంగా జరిగింది. చిన్నారుల వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శోభాయాత్రకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల వేషధారణను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలను శ్రీకృష్ణుడు ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యతకు దోహదపడతాయని మేయర్ తెలిపారు. చిన్నారులను సంప్రదాయ పండుగలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు చేరువ చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్ల కృష్ణ, కార్యదర్శి ఇ. సురేందర్‌రావు, కోశాధికారి రాచర్ల వసంతం, కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కొరమీసాల సుందరగిరి వెంకన్న కోవెలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

**స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు..**

**కన్నుల పండువగా శ్రీకృష్ణుని డోలోత్సవం..**

**చిగురుమామిడి సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గల చారిత్రక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు కృష్ణున్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.విశేష సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.సుందరగిరి సర్పంచ్ జంగా శిరీష రెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి,శేషం నరసింహచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, కంది మాధవి రెడ్డి,బొల్లబత్తి మహేష్,గోగురి రాజిరెడ్డి, వశిష్ట సాయి,నా రోజు ప్రశాంత్,ప్రమీల,మంజుల,గాయత్రి,వర్షిణికాహన్సిక,ఆనందచారి,కవిత ఆలయ సిబ్బంది కంది ఆంజనేయులు,మౌరపు శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లో చేరిన తిక్కలి మహిపాల్

**హనుమాన్ షిండే, జడ్పీ చైర్మన్ రాజు, జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దీన్ సమక్షంలో పార్టీలో చేరిక**



మహమ్మద్‌నగర్: మహమ్మద్‌నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామానికి చెందిన తిక్కలి మహిపాల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ షిండే, జడ్పీ చైర్మన్ రాజు, కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ముజుబుద్దీన్, మహమ్మద్‌నగర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, గాలిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తిక్కలి మహిపాల్‌కు నాయకులు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు సాయిబాబా, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సాయిలు, బి. శంకర్, పోగుల లక్ష్మయ్య, బంటు కాశీరాం, కురుమ రాములు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## విషాద ఘటన

**కూతురు మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్తుండగా తల్లికి గుండెపోటు**



**కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి ) :**

దుర్షేడు గ్రామానికి చెందిన శ్రీవిద్య ఈరోజు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, మృతదేహానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టారు.కాగా, తన కూతురు శ్రీవిద్య ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసినప్పటి నుంచి ఆమె తల్లి బిల్లా సవిత, భర్త సత్యనారాయణ, వయస్సు (65 ) పద్మశాలి,దుర్షెడ్ గ్రామం, తీవ్ర విషాదంలో రోదిస్తూ ఉన్నారు. శ్రీవిద్య మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తీసుకెళ్తున్న సమయంలో, బిల్లా సవితకు ఒక్కసారిగా గుండెనొప్పి రావడంతో వెంటనే కరీంనగర్ రూరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఒకే కుటుంబంలో తల్లి, కూతురు ఇద్దరూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలిసి దుర్షేడు గ్రామ ప్రజలు కూడా తీవ్రగ్ర్భ్రాంతి, విచారం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తదుపరి విచారణ చేపడుతున్నారు.



## నవాబుపేటలో పేకాటరాయుళ్ల అరెస్ట్..

**1300రూపాయల నగదుతోపాటు 4సెల్ ఫోన్లు సీజ్**

**చిగురుమామిడి సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసినట్లు చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు.వారి నుండి 1300రూపాయలతోపాటు నగదు,నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలి

**'సేవా సంకల్ప అభియాన్' జిల్లా కార్యశాల సన్నాహక సమావేశంలో**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని, వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున 'సేవా సంకల్ప అభియాన్' జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిని మల్లేశం పార్టీ శ్రేణులకు సేవా సంకల్పయాన్ ప్రోగ్రాం కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కన్నబోయిన ఓదెలు లు మాట్లాడుతూ... వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సాయిని మల్లేశం సూచించారు. సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పోలింగ్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కో కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ, సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, వైద రామానుజనీ, పుప్పాల రఘు, దండు కొమురయ్య , కరివేద మహిపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ లతోపాటు మండల, జోన్ అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలన ఓర్వలేక బిఆర్ఎస్ డ్రామాలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి



వీణవంక సెప్టెంబర్ 4 (జనంసాక్షి)

వీణవంక తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా పాలన ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉండి ఉచితంగా సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,500 బోనస్,సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,రైతులకు 500 బోనస్,రైతు భరోసా, రుణమాఫీ,నిరుద్యోగులకు 67వేల ఉద్యోగాలు లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల మనసు గెల్చుకుందని,1000 రోజుల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకొచ్చింది ఏం లేదని, హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నిజ వర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు తోనే సాధ్యం అవుతుందన్నారు.

స్మశాన వాటిక అభివృద్ధికి నడుం బిగించిన పాకనాటి రెడ్డి సంఘం నాయకులు...

## స్మశాన వాటిక ప్రహరీ గోడకు 5లక్షలు మంజూరు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పాకనాటి రెడ్డి సంఘం సభ్యుల వినతి..



చిగురుమామిడి సెప్టెంబర్ 4 (జనంసాక్షి): చిగురుమామిడి మండల కేంద్రంలోని పాకనాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.ఈ సందర్భంగా 15గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను సంఘం ప్రతినిధులు కోరుతున్నారు.ఈ స్మశాన వాటిక కోసం మడమడకల సుందరమ్మ లచ్చిరెడ్డి దంపతులు 5గుంటల స్థలాన్ని పాకనాటి రెడ్డి సంఘానికి గతంలో విరాళంగా అందజేయగా సంఘం సభ్యులు మరో 10గుంటల స్థలాన్ని స్వయంగా కొనుగోలు చేసినట్లు వివరించారు.మొత్తంగా 15గుంటల స్థలంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందిస్తే ఈ స్థలం మరింత భద్రంగా మారుతుందని వారు మంత్రిని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు పన్యాల నాగిరెడ్డి,ఉపాధ్యక్షులు మడమడకల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోలుగూరు వెంకటరమణారెడ్డి, కోశాధికారి కొమ్మూరి రవీందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి మడమడకల మహేందర్ రెడ్డి,సంఘం సభ్యులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి,పన్యాల రాజిరెడ్డి, పన్యాల తిరుమలరెడ్డి తదితరులు ఉన్నారు.

## హన్మాజీపేట, బొల్లారంలో

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎర్తింగ్ పనులు



?వేములవాడ రూరల్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): వేములవాడ రూరల్ సెక్షన్ పరిధిలోని హన్మాజీపేట, బొల్లారం గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్తింగ్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను శుక్రవారం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదాల నివారణ, పరికరాల భద్రతే లక్ష్యంగా దెబ్బతిన్న ఎర్తింగ్‌లను బాగు చేయడంతో పాటు అవసరమైన చోట నూతన ఎర్తింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. సెక్షన్ వ్యాప్తంగా నాణ్యమైన, సురక్షిత విద్యుత్ సరఫరా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ వెంకటేశ్వర్లు, హెల్పర్ దేవరాజం పాల్గొన్నారు.

## నూతనంగా నాలుగు పాఠశాలలకు

## ప్రీ ప్రైమరీ తరగతులు



కథలాపూర్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)

కథలాపూర్ మండలానికి 4 ప్రీ ప్రైమరీ తరగతులకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అని తెలిపిన మండలం విద్యాధికారి శ్రీ లోకిని శ్రీనివాస్ జూన్ 12 నుండి ప్రారంభం అయ్యే 2026 -2027 నూతన విద్య సంవత్సరం కు గాను కథలపూర్ మండలానికి 4 ప్రీ ప్రైమరీ తరగతులు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది,

1)ఎంపి యుపిఎస్ దులుర్2)ఎంపిపిఎస్ తక్కళ్ళపెల్లి

3)ఎంపిపిఎస్ అంబారిపేట4)ఎంపిపిఎస్ కలికోట

పై 4 గ్రామంలోని పాఠశాలలో ఈ సంవత్సరం 3 సంవత్సరాలు పైబడిన విద్యార్థులను తల్లిదండ్రులు తప్పనిసరిగా చేర్పించి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి, అలాగే గత సంవత్సరం కూడా 4 పాఠశాలలకు కూడా ప్రీ ప్రైమరీ అనుమతులు వచ్చాయి ,ఆ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచాలి, ఇట్టి పాఠశాలలో స్పెషల్ ఇన్ స్ట్రాక్టర్ మరియు ఒక్క ఆయమ్మ తో పాటు చక్కటి కలర్స్ మరియు చైల్డ్ చైర్ , చిన్న పిల్లల ఆట వస్తువులతో కూడిన తరగతి గది ఉంటుంది , అంతే కాక రెండు జతల యూనిఫామ్ మరియు టై ,బెల్టు ప్రభుత్వం ఇస్తుంది ,కాబట్టి ప్రజాప్రతినిధులు మరియు విద్య వేత్తలు వీడిసి సభ్యులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కథలపూర్ మండల విద్యాధికారి శ్రీ లోకిని శ్రీనివాస్ తెలిపారు.

## ఎరుపుల నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించన

## ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ నాయకులు



ఎడపల్లి, సెప్టెంబర్ 4 ( జనంసాక్షి ) :

ఎడపల్లి మండలం వడ్డాపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ఎరుపుల నర్సమ్మ కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్ముట్ల పద్మ మాదిగ మాట్లాడుతూ, ఎరుపుల నరసమ్మ ఇంటిపైకి కొచ్చి దాడి చేసి ఆమెను చేతి పట్టి ఈడ్చుకెళ్ళి విచక్షణ రహితంగా కొట్టారు. వారు కొట్టడం వలనే ఎరుపుల నరసమ్మ చనిపోవడం జరిగింది. మృతికి కారకులైన వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు మహిళలల పై తక్షణమే హత్య నేరం మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాము. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘమైన మాదిగ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి లస్సింగారి భూమయ్య మాదిగ మాట్లాడుతూ. ఎరుపుల నరసమ్మ మృతి చెంది 17 రోజులు గడిచిన నిందితులను అరెస్టు చేయకపోవడం అంటే ఈ విషయంలో రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు. ఎరుపుల్ల నర్సమ్మ ఇంటిపై కావాలని ఉద్దేశపూర్వకంగా దాడి చేసి అకారణంగా ఆమెని కొట్టి ఆమె చావుకు కారణమైన వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు మహిళలలపై హత్యా నేరం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ విషయంలో ఎడపల్లి మండల ఎస్సై, బోధన్ ఏసీపీ బాధితులతో కలిసి నర్సవ్వ మృతి పై కొన్ని విషయాలను వివరించడం జరిగింది. అదే సమయంలో ఏది ఏమైనా ఈ రెండు రోజులలో పోలీసు యంత్రాంగం నిందితులను అరెస్టు చేయాలని..బాధితులకు న్యాయం చేసి బాధితుల పక్షాన అండగా ఉండాలని కోరారు. నిందితులను అరెస్టు చేయకపోతే మాత్రం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సంఘం కోర్ కమిటీ సభ్యురాలు పెద్దోళ్ల యమున,మాదిగ మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు సావిత్రి, సుధా,ఎమ్మార్పీఎస్ బోధన్ మండల అధ్యక్షులు కుపిరాల రామచంద్రర్ మాదిగ, ఎడపల్లి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు తాడే0 అబ్బయ్య మాదిగ, కొండ్ర పాండు మాదిగ,జంగం ఎల్లయ్య, సాయిలు, పెరవలి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు





కరీంనగర్ క్రైమ్, సెప్టెంబర్ 04 ( జనంసాక్షి ) :

వాహనదారుల సౌకర్యం, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శ్రమదానం చేపట్టారు. కోర్టు చౌరస్తా నుండి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో తీవ్రంగా ఏర్పడిన గుంతలను ట్రాఫిక్ సీఐ అంజయ్య నాయకత్వంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది స్వయంగా పూడ్చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అంజయ్య మాట్లాడుతూ.. రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు పడటంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుంతల్లో మట్టి, గ్రావెల్ వేసి సమం చేయడంతో పాటు, రహదారికి ఇరువైపులా ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనదారుల దృష్టికి అడ్డుగా మారిన చెట్ల కొమ్మలను తొలగించామని పేర్కొన్నారు.బస్సులు, ఇతర వాహనాలు సజావుగా సాగేలా రద్దీని క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాల నివారణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు







ఇబ్రహీంపట్నం: (జనంసాక్షి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విద్య సాగర్ రావు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మండల అధ్యక్షులు ఎల్లల దశరథ రెడ్డి, సీనియర్ నాయకులు సున్నం సత్తయ్య, బద్దం గోపి,నేమూరి సత్యనారాయణ, సంగం సాగర్, భూమేష్ మరియు మహిళలు పాల్గొన్నారు